మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 275 విశాఖపట్నం, 23 ఆగస్టు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

ముగిసిన సీఎం జగన్ ఢిల్లీ పర్యటన

ప్రధాని మోదీతో సీఎం వైఎస్ జగన్ భేటీ ముగిసింది. ఈ భేటీ సందర్భంగా పొలవరానికి నిధులు అలస్యం చేయ కుండా విడుదల చేయాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు. నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీని త్వరితగతిన ఇవ్వాలని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో సీఎం వైఎస్ జగన్ చర్చించారు.

సీఎం జగన్ వినతి పత్రం అందజేశారు.

పొలవరం, రీసోర్స్ గ్యాప్ కింద నిధులు, విభజన హామీలు, ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై ప్రధానికి సీఎం కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.2900 కోట్లు ఖర్చు చేశాము. వీటిని రీయింబర్స్ చేయాలని మోదీని సీఎం జగన్ కోరారు. పొలవరం సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని కోరారు.

టెక్నికల్ అడ్వైజర్ కమిటీ నిర్ధారించిన ప్రాజెక్ట్ వ్యయం రూ. 55,548.87 కోట్లకు ఆమోదం తెలిపాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు. ఇప్పటి వరకు చేసిన పనులకు 15 రోజుల్లోగా రీయింబర్స్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రీసోర్స్ (మిగతా 2లో)

దేశమంతా ఆదివాసీలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

పాడేరు, (విశాఖ సమాచారమ్): దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఆదివాసీలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామాత్యులు అర్జున్ ముండే పేర్కొన్నారు. సోమవారం అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఆంధ్ర తెలంగాణ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో రంప తిరుగుబాటు శత జయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ముఖ్య అతిథిగా పాల్గొన్న ముండే మాట్లాడుతూ, గిరిజనులు ఎక్కడ ఉన్నా ఆత్మాభిమానం కోసం ప్రాణాలు పణంగా పెడతారని, అటువంటి వంశం నుండి వచ్చిన అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారిని ఎదిరించటానికి విప్లవ బాట పట్టారని, మొట్ట మొదటిసారిగా చింతపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేశారని, ఆ దాడికి నేటికీ వందేళ్ల పూర్తయిన సందర్భంగా శత జయంతోత్సవాలు నిర్వహించటం గర్వంగా ఉందన్నారు. మంత్రివర్యులకు తెలుగు రాక పాయినప్పటికీ సభనుద్దేశించి అందరికీ నమస్కారం అని ప్రసంగాన్ని ప్రారంభించి అందర్నీ ఆకట్టుకున్నారు.

ఆజాదీ కి అమృత్ మహోత్సవాలు జరుపుకుంటున్న వేల విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు జరుపుకోవటం, అదే సందర్భంలో రంప తిరుగు బాటు శత జయంతోత్సవాలు జరుపుకోవటం అనందంగా ఉందన్నారు. అమృత్ మహోత్సవాలు జరుపుకోటం అల్లూరి లాంటి విప్లవ వీరుల లాంటి వారి వల్లనే అని చెప్పారు. మహా సమరయోధుడు బిర్సా ముండా పుట్టిన గ్రామం నుండి వచ్చిన నాకు చింతపల్లి ఒకేలా ఉన్నాయని, ఈ వేడుకలలో పాల్గొనటం స్వంత గడ్డపై ఉన్న అనుభూతిని ఇచ్చిందని మంత్రి వివరించారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడి నోటి వెంట మొదటిసారిగా అల్లూరి సీతారామరాజు పేరు ప్రకటించటం హర్షణీయమన్నారు. ఇటీవల భీమవరం లో అల్లూరి కాంస్య విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించారని, గిరిజనులపై ప్రత్యేక అభిమానంతో నవంబర్ 14 వ తేదీని ఆదివాసీ గౌరవ దినంగా ప్రధాని ప్రకటించడం మందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.

18882 మద్రాస్ చట్టం వచ్చిన తరువాత భయం లేకుండా ముందుగానే చెప్పి పోలిస్ స్టేషన్ పై దాడి చేసిన మహా వీరుడు అల్లూరి అని కొనియాడారు. ఇంతవరకు నిర్దక్ష్యానికి గురి కాబడిన జల్, జమన్, జంగిల్ ఇక నుండి నిర్దక్ష్యానికి గురి కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ పాటశాలల్లో విలువిద్య శిక్షణ ప్రవేశ పెట్టాలని రాష్ట్ర ప్రబుత్వానికి సూచించారు. అందరి ప్రశంసలు పొందే విధంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్తామన్నారు. 2014 లో ప్రారంభించిన రెసిడెన్షియల్ పాటశాలలు 740 కి పైగా పెంచి 12 కోట్ల నుండి 38 కోట్లతో ఆదివాసీ పిల్లల కొసమే చేస్తున్నామన్నారు. ఫారెస్ట్ రైట్ ఆక్ట్ ను తీసుకు వచ్చాం. తద్వారా గిరిజనులకు సంబంధించి ఎటువంటి భూ సమస్యలనైనా పరిష్కరించాలని, ఈ చట్టం అమలుకు బటిపిఓ అధికారులకు కృషి చేయాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు తగ్గించటానికి ఆదివాసీ వాడలు, ప్రకృతి పరరక్షించాలని కోరారు. ఆదివాసీలకు దైవంతో సమానమైన చెట్టు పుట్ట భూమిని పరరక్షించాలన్నారు. ఈ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులను పెంచి మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.మనుమంతా గిరి బిడ్డలం - గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేద్దాం

కేంద్ర పర్యాటక శాఖామాత్యులు (మిగతా 2లో)

ఆస్ట్రేలియా ఇండియా ఎడ్యుకేషన్ కౌన్సిల్ 6వ సమావేశం

ఆస్ట్రేలియా సమస్థాయి మంత్రి గౌరవనీయ జేసన్ క్లేర్‌తో కలిసి ఆస్ట్రేలియా ఇండియా ఎడ్యుకేషన్ కౌన్సిల్ (ఎఐఇసి) 6వ సమావేశానికి సహ అధ్యక్షత వహించడమే కాక ద్వైపాక్షిక సమావేశాన్ని కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేడు నిర్వహించారు.

ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా మంత్రులు విద్య, నైపుణ్యాల అభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపకతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఫలవంతమైన చర్చలు జరిపారు. అలాగే, ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలను, స్కిల్లింగ్ సంస్థలను భారత్‌లో క్యాంపస్‌లను ఏర్పాటు చేసి, భారతీయ సంస్థలలో సహకారానికి గల అవకాశాలను అన్వేషించవలసిందిగా శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఆహ్వానించారు. గౌరవనీయ జేసన్ క్లేర్‌ను ఈ ఏడాది చివరిలోగా భారత్ పర్యటనకు రావలసిందిగా ఆహ్వానించారు.భారత్- ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి విద్యను కీలక స్తంభంగా చేసే ఉద్దేశ్యంతో అభ్యాసం, నైపుణ్యాలు, పరిశోధనలలో సహకారాన్ని విస్తరించేందుకు మంత్రులిద్దరూ అంగీకారానికి వచ్చారు.

ఆస్ట్రేలియా- ఇండియా ఎడ్యుకేషన్ కౌన్సిల్ 6వ సమావేశంలో మాట్లాడుతూ, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, పరిశోధనా ప్రాధాన్యతల చర్యలను బలోపేతం చేసేందుకు, సంబంధాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ఎఐజిసి అత్యంత ప్రభావంతమైన ఫోరం అని శ్రీ ప్రధాన్ అన్నారు. వచ్చే ఏడాది ఎఐజిసి 7వ సమావేశాన్ని భారత్‌లో నిర్వహించవలసిందిగా ఆయన ఆస్ట్రేలియా బృందాన్ని ఆహ్వానించారు.

ఆయుర్వేద, యోగ, వ్యవసాయం తదితర రంగాలలో ఇరు దేశాల మధ్య పరిశోధనకు సహకారం (మిగతా 2లో)

20వేల మందితో సాగరతీర స్వచ్ఛత కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 26వ తేదిన నిర్వహించబోవు సాగరతీర స్వచ్ఛత కార్యక్రమాన్ని 20వేల మందితో చేపడుతున్నట్లు జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలక్టర్ పీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఈ విషయమై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ సాగరతీర పరిరక్షణకు "పార్టే" సంస్థ సహకారంతో సాగరతీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 40 ప్రాంతాలలో బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ ను చేపడుతున్నట్లు కలక్టర్ తెలిపారు. ఉదయం 6గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పర్యాటకులు ఎక్కువగా సంచరించే బీచ్ తీర ప్రాంతాలలో ఎక్కువ ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందన్నారు. బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ ను ఫొటోలు/వీడియో రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం అవసరమైన మంచినీరు, గ్లౌజులు, డస్ట్ బిన్లు, డస్ట్ కలక్షన్ బ్యాగులను తదితరాలను ఏర్పాటు చేయవలసినదిగా జి.వి.ఎం.సి అధికారులను ఆదేశించారు. విశాఖనగరంలో 20వేల మందితో బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ గిన్నిస్ రికార్డులో చేరే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు నేవీ, పోలీస్, వాలంటీర్ సంస్థలు, విద్యానిలయాలు, విద్యార్థులు, ప్రభుత్వ (మిగతా 2లో)

ఆదర్శ పాలన అందిస్తున్నాం : బొత్స

విజయనగరం: నిజాయితీగా, పూర్తి పారదర్శకతతో, ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్న తమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. దేశానికే ఆదర్శవంతమైన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి రెండు కళ్లలాంటివని పేర్కొన్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక, దూరదృష్టితో ప్రవేశపెట్టిన ఈ సచివాలయ వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. గరివిడి మండలం కోదూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి, సచివాలయ సహాయకులు చేత వారు చేస్తున్న పనిని, తమ శాఖలపరంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. దిశయాప్ పనితీరును పరీక్షించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా, కులమతవర్గ వివక్షత లేకుండా, పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమం అందాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో, జన్మభూమి కమిటీలను విధ రూపాల్లో ప్రసన్నం చేసుకుంటే తప్ప, సంక్షేమ కార్యక్రమాలు అందేవి కావని విమర్శించారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఎటువంటి సమస్య వచ్చినా, కనీసం పదిమంది ఉద్యోగులు, గ్రామం నడిబొడ్డున వారికి సేవలందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని చెప్పారు. ముసుసెప్పకూ కనీవినీ ఎరుగని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికి దక్కిందన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక, ప్రతిపక్ష నాయకులు తప్పుడు విమర్శలు చేస్తున్నారని ద్వజమెత్తారు. ప్రతీ కుటుంబానికి లబ్ధి జరిగిందని, ఒక్క కోదూరు గ్రామానికే ఈ మూడేళ్లలో సుమారు రూ.15కోట్ల మేర సంక్షేమ పథకాలు అందాయని (మిగతా 2లో)

భవన నిర్మాతలకు కమిషనర్ సూచన : గ్రీన్ తెరలు వేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిర్మాణ దశలో వున్న భవనాలకు గ్రీన్ తెర తప్పనిసరిగా వేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. సోమవారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా నాలుగవ జోన్ 28వ వర్డు పరిధిలోని రాంనగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో నిర్మాణ దశలో ఉన్న భవనాలకు గ్రీన్ తెరలను ఉపయోగించాలని, గ్రీన్ తెరలు ఉపయోగించని భవన యజమానులకు నోటీసులు ఇవ్వాలని పట్టణ ప్రణాళికా అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి క్లాప్ వాహనాల ద్వారా ప్రతి రోజు తడి-పొడి చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. కాలువలో పూడికలు పరిగా చేయడం లేదని, పూడికలు వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

అనంతరం సీజనల్ వ్యాధులపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు దోమలు ఎలా అభివృద్ధి చెందుతాయో స్వయంగా చూపించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని, మూడు దినాల కంటే ఎక్కువ రోజులు ఇంటిలో నీరు నిల్వలేకుండా చూడాలని, పరిసరాలు పొడిగా ఉండేటట్లు చూడాలని పజలకు సూచించారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించాలని, వాటి నిర్మూలనకు కృషి చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలకు డెంగ్యూ, మలేరియా తో పాటూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజినీరు కృష్ణ రావు, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, ఎడిది పుణ్యవతి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొనారు.

రైతుల ఖాతాల్లోకి 23,875 కోట్లు

జగన్ చెప్పారంటే చేస్తారంతే. పార్టీలో నమ్ముకున్న వారంతా ఇప్పటి వరకు చెప్పే మాట. ఇప్పుడు రైతుల్లోనూ ఇదే మాట వినిపిస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట పక్కగా అమలు చేస్తున్నారు. కరోనా .. ఆర్థిక కష్టాలు ఉన్నా వెనుకడుగు వేయలేదు. ప్రత్యేకంగా రైతులకు సంబంధించిన అంశాల్లో తన తండ్రి కంటే రెండగులు ముందుకే వేస్తానని చెప్పిన విధంగానే ముందుకెళ్తున్నారు. వ్యవసాయం దండుగ అనే టీడీపీ ప్రచారం నుంచి వ్యవసాయం పండుగగా చేసి చూపిస్తామనే వైఎస్సార్ స్ఫూర్తితో జగన్ నాడు తన తండ్రి పేరుతోనే వైఎస్సార్ రైతు భరోసా ప్రకటించారు.

నాలుగేళ్ల పథకం అయిదేళ్లకు పెంపు ఈ పథకం ప్రకటించే సమయంలో నాడు జగన్ నాలుగేళ్ల కాలంలో ఒక్కో రైతు కుటుంబానికి రూ 12,500 చొప్పున ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ 50 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ, అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం పేరుతో తరువాత దీనిని అయిదేళ్ల కాలం అమలు చేయటంతో పాటుగా ఒక్కో విడతలో రూ 13,500 చొప్పున అందిస్తూ సంవత్సరానికి 13,500 చొప్పున రూ 67,500 మేర రైతులకు అందిస్తున్నారు. మేలో రూ.7,500, అక్టోబర్‌లో రూ.4వేలు, జనవరిలో మిగిలిన రూ.2వేలు చొప్పున జమ చేస్తుమన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసా కింద రూ.23,875 కోట్లు జమ చేశారు. వెట్‌ల్యాండ్ ఆధారంగా అర్హులైన భూ యజమానులతోపాటు దేవదాయ, అటవీభూమి సాగుదారులు, భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన సాగుదారులను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయం తీసుకుంటున్నారు.

గత ప్రభుత్వానికి..ఇప్పటికీ తేడా ఇదేనంటూ గత ప్రభుత్వంలో రైతు రుణ మాఫీ పేరుతో రూ 87,612 కోట్ల మాఫీకి హామీ ఇచ్చి..కేవలం రూ 15 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసారు. అదే విధంగా ..ఈ మూడేళ్ల కాలంలో సీఎం జగన్ వైస్సార్ సున్నా వడ్డీ ద్వారా రైతన్నను ప్రోత్సహించేందుకు 1282 కోట్ల రూపాయాలు విడదల చేసారు. దీంతో పాటుగా ఏ సీజన్ లో పంట నష్టం జరిగితే అదే సీజన్ ముగిసే లోగా పరిహారం అందించేలా నిర్ణయించారు. పరిహారం పొందే వారి జాబితాలను సంబంధిత సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నారు. అర్హులు ఎవరైనా అందులో పేరు మిస్ అయితే..చేర్చుకునే అవకాశం (మిగతా 2లో)

నాడు నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం : పతివాడ

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఎండాడ బీచ్ రోడ్డులో ఉన్న గవర్నమెంట్ రెసిడెన్షియల్ వి. హెచ్ . గర్ల్స్ స్కూల్ లో ఏపీ ఈ డబ్ల్యూ ఐ డీ సి డైరెక్టర్ పతివాడ వెంకట లక్ష్మి కనకరాజు ఆధ్వర్యంలో మనబడి నాడు నేడు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసారు . ఈ పాఠశాలకు రూ 27,50,000 లు మంజూరు చేయడం జరిగింది . ఇందులో భాగంగా మొదటి విడతగా రూ 3,62,000 లు విడుదల తో పనులకు శ్రీకారం చుట్టారు . ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎమ్. మహేశ్వర రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్, స్కూల్ సిబ్బంది, కమిటీ మెంబర్స్, వై యస్ ఆర్ సి పి నాయకులు, మారిశెట్ల నాగేశ్వరరావు, యస్. దుర్గా రావు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహనా సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథి గా శ్రీ ఎస్ కె వెంకట సతీష్, దిల్కార్డిక్ టెక్నికల్ ఎక్స్పర్ట్ ప్యానెల్ మెంబెర్ - టెక్నాలజీ డెవలప్మెంట్ ప్రోగ్రాం మరియు పి. సునీల్ కుమార్, సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ సీఈఓ పాల్గొన్నారు. వెంకట సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రపంచం లోని డ్రోన్ టెక్నాలజీ మొత్తం ఇజ్రాయేల్ నుండి అన్ని దేశాలకు వ్యాప్తి చెందుతుందని అందుకు తగ్గట్టు గా విద్యార్థి దశ లోనే నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. ఈ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరిస్తూ డ్రోన్స్ యొక్క అప్లికేషన్స్ ఎన్ని రంగాలలో ఉన్నాయో అని పలు ఉదాహరణలు తెలియజేసారు. ఈ సదస్సు లో టిపిఓ హేమంత్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ కేవలం ఒక ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులకే పరిమితం కాదు అని ఈ టెక్నాలజీ ద్వారా అందరికి సమాన అవకాశాలు వరిస్తాయ్ అని చెర్కొన్నారు . కళాశాల ప్రిన్సిపాల్ డా. చల్లా నరసింహం మాట్లాడుతూ అకాడెమిక్ సబ్జక్ట్ తో పాటు ఈ విధమైన అంతర్జాతీయ ప్రాముఖ్యత ఉన్న కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయంగా టెక్నాలజీ ఎన్ని దశలకు వ్యాపించి ఉంది అని పలు ఉదాహరణలు తెలిపి అందుకు అనుగుణముగా ఆలోచన విధానం కార్యాచరణ విధి విధానాలు ఉండాలని సూచించారు.

సదస్సు ముగింపు దశ లో శ్రీ వెంకట సతీష్ నీ శాలువా తో సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాధిపతులు, స్టేసెమెంట్ కోఆర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 23-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : ఏకాదశి ఉ. 06.07 త. ద్వాదశి
నక్షత్రం : అర్ధ ఉ. 10.43
వర్జ్యం : రా. 12.09 ల 01.56 వ.

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

విశాఖపట్నంలో పన్నెండు లే ఔట్లలో టిడ్కో గృహ ప్రవేశాలకు సన్నాహాలు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం లో పన్నెండు లే అవుట్లలలో టిడ్కో గృహాలు ప్రవేశాలకు సన్నాహాలు చేసినట్లు ఏ.పి.టిడ్కో డైరెక్టర్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.అధికారిక పర్యటనలో భాగముగా నేడువిశాఖపట్నంలో ఖేత్రస్తాయి పరిశీలన చేస్తు జి.వి.యం.సి పరిధి లో గృహ ప్రవేశాల ప్రారంభ్ త్సవమునకు కార్యాచరణ చేస్తున్నటువంటి రాజీవ్ కాలనీ, గౌరినగర్, ముత్తమాంబ కాలనీ, పైడిమాంబ కాలనీ, చికాపేట, సీహార్స్ పరవాడ ఈ రాతివెరువు మరియు ఆదర్శగ్రామం మధురవాడ సుద్దగెడ్డ ప్రాజెక్ట్ లోకేషన్స్ లలో జరుగుతున్నా పనులు పరిశీలించి , తుదిమెరుగులు త్వరితంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే విధంగా తయారు చేసి అన్ని గృహాలను అందించాలని నిర్దేశించడమైనది.

మునిసిపల్ అధికారులు ను సంప్రదిస్తూ ప్రారంభోత్సం రోజున లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఐన వాళ్ళ డాకుమెంట్స్ పంపిణి చేయుటకు సిద్ధం చేయాలనీ నిర్దేశించడం ఐనది. లబ్ధిదారులకు కరెంటు మీటర్లు వారి పేరు మీద అప్లై చేసుకునేటట్లు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలపడమైనది.భారతదేశం లో ఏ రాష్ట్రము లో అమలుజ్జనటువంటి ఒక్క రూపాయి కె 300 చదరపు అడుగులు గృహాన్ని అందజేస్తూ రిజిస్ట్రేషన్ లు అన్ని చతెగొర్ల లకు ఉచితంగా అందజేస్తూ న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే ఇంటి అవకాశం స్త్రీ ప్రజలకు అందిస్తున్న దరిమిలా ముఖ్యమంత్రి కి ప్రజల దీవెనలు అందజేయాలని కోరడమైనది.పర్యావరణం పరిరక్షణ లో భాగముగా బయోఫెన్సింగ్ విధానములో టిడ్కో గృహ సముదాయాలలో వన్ మిలియన్ మొక్కలు నాటే కార్యక్రమమును ప్రతి ఒక్కరూ భాధ్యతగా చేపట్టాలని సూచించడం జరిగింది.ఇంకాము పూర్తి చేయవలసిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవము నకు సిద్ధము చేయాలని సదరు కాంట్రాక్టింగ్ ఏజెన్సి వారిని కోరడం జరిగింది.అదే విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో ప్రభుత్వం నూతనముగా జారీ చేసినటువంటి మార్గదర్శకాలపై యూ.సి.డి ఇంజనీరింగ్ అధికారులకు స్వయముగా తెలియజేయడం జరిగింది తదనుగుణంగా సంబందిత కలిసి కార్యాచరణను రూపొందించి బ్యాంక్ అధికారులు మరియు యూ.సి.డి అధికారులు కలిసి సమన్వయముతో పనిచేసి లబ్ధిదారులకు వీలైనంత త్వరగా రుణాలు అందించి ప్రభుత్వము నిర్దేశించిన విధముగా టిడ్కో గృహ ప్రవేశాలు జరిపి లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి వారికి యాజమాన్య హక్కు పత్రాలను మరియు ఇంటి తాళాలను అందించే కార్యక్రమము చేపట్టాలని సూచించడం జరిగింది. మరియు బ్యాంకు లన్ని ఎస్ ఎల్ బి సి లో ఇట్టున లోన్ కు రెండు సంవత్సరాల మారటోరియం పీరియడ్ ఉన్నందున బ్యాంకు లకు ఎటువంటి వడ్డీ చెల్లించిన అక్కర్లేదు. బ్యాంకు లు ఎక్కువైనా ఇటువంటి పరిస్థితి ఉండే బ్యాంకు అధికారులకు వెంటనే తెలియజేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి , ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ డి. ఎన్.ఆర్. సుధాకర్ , డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.ఉమా మహేశ్వరి , జి వి ఎం సి అధికారులు డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బ్యాంకు లింకేజ్ ప్రసాద్ వారి సహాయోద్యగులు సి.ఎల్.టి.సిలు, అసిస్టెంట్ ఇంజనీర్స్, సిబ్బంది కాంట్రాక్టింగ్ ఏజెన్సి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ పాలనను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం, కొత్తవలస 4వ నచివాలయం, 8వ మరియు 9వ వార్డుల పరిధిలో గల కొత్తవలస ప్రాంతంలో 2వ రోజున సోమవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో కేపీఓ పాఠశాల ప్రాంతం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి సాయంత్రం వరకు అన్ని వీధులలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే గారు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి జగన్ గారి వైసీపీ ప్రభుత్వం ఈముడెళ్ళ పరిపాలన కాలంలో చేసిన సహాయాన్ని మరొకారి తెలియ చేస్తూ, అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంలో పాటు వారికి గల సమస్యలను సహాతం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరి గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే కి ప్రజలు ఘనంగా స్వాగతం పలకగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నిండు మనసుతో ఆశీర్వదించి మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు ముసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏయేంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు పాల్గొని జయంతి, వార్డు ఇంచార్జీ గోగు గాయత్రి, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ముగిసిన సీఎం జగన్ ఢిల్లీ పర్యటన

గ్యాప్ కింద ఏపీకి రావాల్సిన రూ. 32,625.25 కోట్లు మంజూరు చేయాలని సీఎం జగన్ కోరారు.

తెలంగాణ డిస్కంల నుంచి రావాల్సిన బకాయిల అంశాన్ని కూడా ప్రధాని వద్ద సీఎం జగన్ ప్రస్తావించారు. రూ. 6,756 కోట్ల బకాయిలు ఉన్నాయని, 8 ఏళ్లగా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ క్రమంలోనే విభజన హామీలు అమలు చేయాలని కోరారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని ప్రధాని మోదీని సీఎం వైసీ జగన్ కోరారు. ప్రత్యేక హోదాతోపాటు హామీలు అమలు చేయాని విజ్ఞప్తి చేశారు. మరో 12 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని సీఎం జగన్ వినతి పత్రం అందజేశారు.

అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైసీ జగన్‌మోహన్‌రెడ్డి.. థిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం వైసీ జగన్ భేటీ అయ్యారు. ప్రధానితో భేటీలో సీఎం జగన్‌తో పాటు వైసీపార్టీఎం ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఉన్నారు.

కాగా, ప్రధాని మోదీతో సమావేశం సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు సీఎం జగన్. పొలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాల మేరకు నిధుల విడుదల, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు, నిధుల విడుదల తదితర విషయాల గురించి మాట్లాడనున్నారు. అలాగే, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌కర్‌లను కూడా సీఎం వైసీ జగన్ కలిశారు.

దేశమంతా తలదాన్చేలరు మోకరిల్లే సమున్నత శిఖరాలకు కృషి

జి. కిసన్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా గిరిజన బిడ్డలమని, అల్లూరి వారసులమని తెలిపారు. గామ్ గంటం దొర వారసుల 75 ఏళ్ల కల సాకారమైందని, వారి వారసులు 11 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని, నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ రెబల్ రెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తుందని తెలిపారు. ఈ ఏడాదంతా అల్లూరి 125వ జయంతి ఉత్సవాలు నిర్వహించటానికి కృషి చేస్తున్నామన్నారు. ఆజాదీకి అమృత్ మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ఐక్యతను, సమగ్రతను చాటి చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. రవి ఆస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి పారాట యోధుడు అల్లూరి మన తెలుగు వాడు కావటం మనందరికీ గర్వకారణమన్నారు. అల్లూరి పుట్టిన భీమవరం కు ప్రధాని నరేంద్ర మోదిని తీసుకు రావటం జరిగిందని, అల్లూరి కీర్తిని, చరిత్రను దేశమంతా ఛాతి చెబుదామని మంత్రి పేర్కొన్నారు. చింతపల్లి, రాజమొండ్రింగి, కృష్ణదేవి పేట పోలీసు స్టేషన్లపై దాడి చేసి బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించారని కొనియాడారు. జల్, జమీన్, జంగిల్, అనే నినాదంతో ఆయుధాలతో బ్రిటిష్‌వారిపై పారాట చేసి అమరుడ గిరిజనులను చైతన్యవంతులను చేశారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అల్లూరి నడయాడిన ప్రాంతాలను, పోలీసు స్టేషన్లను, భావి తరాలకు స్ఫూర్తిగా, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. కర్నాటకలోని బెంగళూర్, దేశ రాజధాని దిల్లీలో కూడా అల్లూరి శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు పీడిక రాజన్న దొర మాట్లాడుతూ, పారాట యోధుడు అల్లూరి సీతారామరాజు, ఆయన అనుచరులు గామ్ గంటం దొర, ఘామ్ మల్లు దొర పారాటాలను స్ఫూర్తి గా తీసుకుని వారి అడుగు జాడల్లో నడవాలని కోరారు. రాజేంద్రపాలెం ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. కె.డి పేటలో అల్లూరి స్మృతి వనాన్ని రూ.66లక్షలతో అభివృద్ధి చేయటానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. తాజాగి లో రూ. 35 కోట్లతో స్వాతంత్ర్య సంరయోధుల మ్యూజియం నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పారాట ఫలితమే అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం, 1/70 చట్టం అమలులోకి రావటానికి గుర్తు చేశారు. రాష్ట్రంలో తొమ్మిది లక్షల ఎకరాల భూములకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు.

అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి మాట్లాడుతూ, సీతారామరాజు గిరిజనుల్లో ధైర్యాన్ని, పారాట స్ఫూర్తిని నింపారన్నారు. గిరిజనులను ప్రోత్సహిస్తే, ఎక్కడా తగ్గరని అన్నారు. గిరిజన ప్రాంత సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామని, సానుకూలతతో గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు. మల్లుదొర కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. నేటి యువత పారాట పిరుల గురించి తెలుసుకొని వారి అడుగు జాడల్లో నడవాలన్నారు.పాడేరు శాసన సభ్యులు కొత్తగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు తెలుగు వారి పారాటాని ప్రపంచానికి చూపించారన్నారు. రూ. రెండు కోట్లతో అల్లూరి సదయాతిన ప్రాంతాలు సుంప, రాజేంద్రపాలెం, అభివృద్ధి చేస్తామన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుండి గిరిజన ప్రాంతాన్ని అల్లూరి జిల్లగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ జిల్లా నుండి గామ్ మల్లుదొర మొట్ట మొదటి పార్లమెంటేరియన్ గా ఎంపికయ్యారని గుర్తు చేశారు. గామ్ మల్లుదొర, గామ్ గంటందొర జీవిత గాథలను పాట్యాంశాలుగా పొందు పరచాలన్నారు. అల్లూరి ఆశయ సాధనకు తడ్డి వీరయ్య, మల్లి కామయ్య పారాటాలు చేశారన్నారు.

ఆంధ్ర, తెలంగాణ క్షత్రియ సేవ సమితి అధ్యక్షులు పెరిచర్ల నాగరాజు అధ్యక్షోపన్యాసంలో మాట్లాడుతూ, బ్రిటిష్ కాలం నాటి చింతపల్లి పోలీసు స్టేషన్ పునరుద్ధరణ పనులు చేస్తున్నామన్నారు. 1922 ఆగష్టు 22 న చింతపల్లి పోలీసు స్టేషన్ పై దాడి చేసి నేటికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శత జయంతి ఉత్సవాలు మా అధ్యర్యంలో నిర్వహించటం సంతోషంగా

గామ్ బోడి దొరకు ఘన నత్కారం: గామ్ గంటం దొర మనుమడు గామ్ బోడి దొరకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారి వారసులు 11 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు అల్లూరి గుర్తుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను డిజిటల్ ఆవిష్కరణ గావించారు.

ఆంధ్ర, తెలంగాణా క్షత్రియ సేవా సమితి అధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు రాజన్న దొర, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి, పాడేరు, అరకు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి ఫాల్గుణ, జల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి సతీశ్ కుమార్, సంయుక్త కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు మేరిద జాన్సి, బదిడిఏ పి.ఓ. రోణంకి గోపాల కృష్ణ, నట్ కలెక్టర్ వి. అభిషేక్, ట్రైకార్ డైరెక్టర్ ఇ.రవీంద్రబాబు, ఏపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు టి. నరసింగ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాం ఇండియా ఎక్సలెన్సీ కౌన్సిల్ 6వ సమావేశం

అవసరాన్ని ప్రధాన్ నొక్కి చెప్పారు. మైనింగ్, లాజిస్టిక్ నిర్వహణ తదితరాలలో నైపుణ్యాల ప్రమాణీకరణకు సహకారానికి ఆయన పిలుపు ఇచ్చారు. భారత్ డిజిటల్ యూనివర్సిటీని, గతి శక్తి యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన పాఠ్యాంశాలను, ఇతర అంశాలను ఇరు దేశాలు కలిసి పని చేసి నిర్ణయించవచ్చని ఆయన అన్నారు.

దీనితోపాటుగా, ఆస్ట్రేలియాకు వెళ్ళే భారతీయ విద్యార్థుల పెండింగ్ వీసాల సమస్యను కూడా శ్రీ ప్రధాన్ లేవనెత్తారు. కాగా, పెండింగ్ వీసాల వ్యవహారాన్ని వేగవంతం చేయడంలో సహకరిస్తామని ఆస్ట్రేలియా మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం, ఇరువురు మంత్రులు సంయుక్త వెలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఇరు దేశాలలో నియంత్రణా వాతావరణాన్ని భాగస్వామ్య అవగాహనను పెంపొందించుకునేందుకు, సంస్థల దృఢమార్గ చలనశీలతను ప్రోత్సహించేందుకు దేశాంతర విద్యపై వర్కింగ్ గ్రూపు ఏర్పాటును ప్రకటించారు. జూన వారధులను నిర్మించేందుకు, పరస్పర వృద్ధి, సునంపన్నత కోసం విద్య, నైపుణ్యాలు, పరిశోధనలలో ఆస్ట్రేలియాతో ద్వైపాక్షిక చర్చలను, చర్యలను గాఢం చేసేందుకు భారత్ కట్టుబడి ఉందని శ్రీ ప్రధాన్ పునరుద్ఘాటించారు.

ఎమ్మెల్సీ, ఎస్ఎస్‌బబ్ల్యు విద్యా మంత్రి గౌరవనీయ సారా మిచెల్ తో కలిసి ప్రధాన్ ఒక పాఠశాలను సందర్శించనున్నారు. ఆయన నిడ్వీల్ గల టిఎఎఫ్ఇ ఎన్ఎస్ఎఫ్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యుఎన్ఎస్‌డబ్ల్యు)ను సందర్శించి, ఆస్ట్రేలియా ప్రభుత్వ విద్యా విభాగపు సీనియర్ ప్రతినిధులు, వైస్ ఛాన్సలర్‌లతో ముచ్చటిస్తారు.

అదర్శ పాలన అందిస్తున్నాం : బొత్స

చెప్పారు. అవినితి రహిత, అదర్శవంతమైన పాలన అందిస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

జెడ్పి వైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, దళారులు, మధ్యవర్తులు లేకుండా, ప్రజలకు నేరుగా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందన్నారు. ప్రజల ముంగిటే సేవలను అందించేందుకు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతిసెలా 1వ తేదీన ఇంటి గుమ్మం వద్దకే పింఛన్లను పంపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికే దక్కిందన్నారు. ఒకప్పుడు త్రాగడానికి నీరు, నిలువ నీడ లేని పరిస్థితి నుంచి, తమ ప్రభుత్వం వచ్చాక అన్ని రకాల మౌలిక వసతులను కల్పించడంతోపాటు, అర్హత ఉన్న ప్రతీకుటుంబానికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. జరిగిన అభివృద్ధికి మాదాలని, మార్పును గ్రహించాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో జల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్డిఓ అప్పారావు, జెడ్పి సిఇఓ ఎం.ఆశోకుమార్, జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, ఎంపిపి వైర్మన్ ధనాల జగర్తన, సర్పంచ్ గేదెల కృష్ణవేణి, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వై రమణ, తాశీల్దార్ తాడ్డి గోవింద, ఇతర మండల, డివిజన్ స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి 23,875 కోట్లు

కల్పించారు. వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద 2019-20లో 46.69 లక్షల రైతు కుటుంబాలకు రూ.6,173 కోట్లు అందించారు. ఇక, 2020-21లో 51.59 లక్షల రైతు కుటుంబాలకు రూ.6,928 కోట్లు అందించగా.. 2021-22లో 52.38 లక్షల రైతు కుటుంబాలకు రూ.7,016.59 కోట్ల సాయం అందించారు. 2022-23లో 50.10లక్షల అర్హులైన రైతు కుటుంబాలకు లబ్ధిచేకూర్చేందుకు నిర్ణియించారు.

50 లక్షల రైతు కుటుంబాలు..23,875 కోట్ల ప్రయోజనం అందులో భాగంగా వారికి మొదటి విడతగా తాజాగా 50,10,275 రైతు కుటుంబాలకు రూ.3,657.87 కోట్ల సాయం విడుదల చేసారు. రైతులకు మేలు చేసే అంశంలో గత ప్రభుత్వానికి.. ఇప్పటి ప్రభుత్వానికి తేడా గమనించాలని ముఖ్యమంత్రి జగన్ పదే పదే కోరుతున్నారు. ఉచిత పంటల బీమా ద్వారా 31 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రైతులకు మేలు చేసే అంశంలో ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. ఓటు వేసినా వేయకపోయినా మంచి చేసే పని జరుగుతోందని ప్రభుత్వం చెబుతోంది. కేంద్రం ప్రకటించిన పంటలకు కూడా మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తున్నారు. ఈ మూడేళ్లలో రాష్ట్రంలో కరువు కనిపించ లేదు. ఆపర ధాన్యాల ఉత్పత్తి సగటున 16 లక్షల టన్నులు పెరిగింది. గత ప్రభుత్వంలో వడ్డీ లేని రుణాలకు బడ్జెట్లలో చెల్లించింది రూ.782 కోట్లుగా ఉంది.

వివక్షకు..రాజకీయాలకు తావు లేకుండా.. వైసీపీ ప్రభుత్వం మూడేళ్లలో వడ్డీలేని రుణాలను ఇచ్చింది రూ.1282 కోట్లుగా అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద ఏటా మూడు విడతల్లో కలిపి రూ.13,500 చొప్పుబడి సాయం అందిస్తోంది. మే లో రూ.7,500, అక్టోబర్‌లో రూ.4 వేలు, జనవరిలో మిగిలిన రూ.2 వేలు చొప్పున జమ చేస్తున్నారు. భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులలో పాటు దేవదాయ, ఆటవీ, వక్ఫ్ తదితర ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న కౌలుదా రులకు కూడా ఈ సాయాన్ని వర్తింపచేలా నిర్ణయం తీసుకున్నారు.

20వేల మంతితో సాగరతీర స్వచ్ఛత కార్యక్రమం

ఉద్యోగులు, స్వచ్ఛందంగా అంకిత భావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

తదుపరి ఈ కార్యక్రమం నిర్వహణ పై గౌరవ ముఖ్య మంత్రికి ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జి.వి.ఎం .సి కమిషనర్ లక్ష్మీషా, జల్లా అటవీ అధికారి రాహుల్ పాండే, డి.సి.పి. సునీల్ సుమిత్ గరుడ్, డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ మాసేహ్ సోహేద్, నేవీ అధికారులు, జల్లా అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 23-8-2022

శాస్త్రవేత్తలకే అంతుచిక్కని సైన్స్

మహాభారతం వ్యాసుడు రచించి 5,000 సంవత్సరాలు అవుతుంది. అని కొందరు చరిత్రకారులు చెబుతుంటారు.

5 వేల సంవత్సరాలకు పూర్వం ప్రపంచంలో ఎక్కడ ఆ ఏ భాష లేదు, ఏ లిపి లేదు, అలాంటి సమయంలో ఇప్పటికీ సాధ్యం కాని ఈ విధంగా గ్రంధాన్ని రచించడం గొప్ప విషయం.

మహాభారతం మించిన ఇతిహాసం, అంత సాహిత్యం ఇంకోటి రాలేదు, ఇంతటి 5000 సంవత్సరాల తర్వాత కూడా అంత గొప్ప సాహిత్యం, లేదు రాదు.

భారతం అప్పటి గొప్ప చరిత్రను తెలియజేస్తుంది, ఇప్పటికీ అందని సైన్స్ కనుక్కోలేని విషయాలను ఎన్నో మనకు మహాభారతం తెలియజేస్తుంది.

మహాభారతం పైన ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి, మహాభారతం నిజంగా జరిగిందా? లేదా ఊహా?

చాలామంది మహాభారతం ఒక కల్పన అని అనేస్తూ ఉంటారు.

అలా అనడం కాదు దానికి ఆధారాలు కూడా చూపించాలి, మనకు తెలియని వాటిని ఊహలు అని ఎలా అనగలం.

మన దౌర్భాగ్యం ఏంటంటే మనవారు చేయకపోయినా, విదేశీయులు పరిశోధన చేసి మనకు తెలియచేశారు.

మహాభారతంలోని అదిపర్వం లో ఎన్నో అద్భుతాలు ఉన్నాయి.

ముఖ్యంగా ధృతరాష్ట్రుడు పాండురాజు పుట్టుక వ్యాసుడు నియోగ ధర్మం ద్వారా అంబా, అంబాలిక లకు కనడం. దాసికి విదురుడు జన్మించడం.

ఇందులో ఏం విచిత్రం ఉంది అంటున్నారా?

ఇక్కడ ముగ్గురికి పుత్రుల జన్మించడం జరిగింది మరి దీన్ని వ్యాసుడు ఎలా నిర్మయం చేశాడు.

1974లో ఆయోవ యూనివర్సిటీలో డోనాల్డ్ లాకె అనే ఇద్దరూ శాస్త్రవేత్తలు దీనిపై పరిశోధన చేశారు, స్త్రీ పురుష సంభోగ సమయంలో వారి మానసిక స్థితి లే బిడ్డ లింగాన్ని నిర్ణయిస్తాయి, అని ప్రపంచానికి తెలియజేశారు.

నేడు మనం వాడే స్పెర్మ్ డొనేషన్ ఆనాటి నియోగపద్ధతి ఒకటే.

ఈ ఆ పిండం కింద పడింది. వ్యాసుడు వచ్చి ఆ పిండాన్ని 101 కుండల్లో అవు నెయ్యి నింపి, ఒక పద్ధతి ద్వారా దాచి ఉంచాడు, గాంధారిని ప్రతిరోజు వాటిని తాకమని చెప్పేవాడు, మాతృ తల్లి ప్రేమ స్పర్శ ద్వారా ఆ కుండలలోని పిండాలు బయట కూడా పెరిగాయి.

పిటిని నేటి ఆధునిక వైద్యులు మూడు రకాలుగా విభజించారు.

పిండాలను ముక్కలు చేయడం మెడికల్ భాషలో

1. స్టైనింగ్ ఎంబ్రియో

2. ఆర్టిఫిషియల్ యూటర్సైన్ కృతిమ గర్భాన్ని పొలిన వాతావరణాన్ని నిర్మాణం చేయడం.

3. మదర్ టచ్

టెస్ట్ ట్యూబ్ బేబీలు వశిష్ఠుడు, అగస్త్యుడు. ద్రోణాచార్యుడు , క్రుతుడు, కృపి. స్త్రీ బీజం నుంచి అండ కణాన్ని సేకరింది , గర్భాశయం బయట చుట్టూ పొరలు నుంచి వీర్యకణాలను వదలడం అనేది 5 వేల సంవత్సరాల క్రితమే తెలుసు అంటే ఆశ్చర్యమే కదా!

ద్రోణుడిని కుంభసంభవుడు అని అంటారు అంటే ప్రత్యేకమైన కుండ లో పుట్టిన వాడు అని అర్థం.

శిఖండి పాత్ర

Transgender Trans sexual లింగ మార్పిడి మహాభారతం కాలం నాటికే ఇది ఉంది .భీష్ముడిని చంపేందుకు అంబా శిఖండి గా మారింది. మొదటి అడ పిల్లగా పుట్టి మగవాడి లక్షణాలు గల పాత్ర శిఖండి. ఇప్పుడూ మనం చెప్పుకునే Transsexualism ఇపుడు surgeryలు చేసుకోవడం కూడా చూస్తున్నాం. ఒక యక్షుడు ఆమెకు సైకియాట్రిక్ treatment చేయటం జరిగింది. అడ పిల్లగా పుట్టి పూర్తిగా మగ వాడిలా మారడం.

బృహన్నల పాత్ర Temporary Trans-sexualism ఇప్పటి మోడర్న్ సైన్స్ లో hermaphroditism అంటారు. కొంతకాలం స్త్రీగా ఉండి పురుషుడు గా మారే ప్రక్రియ ఇది ఉర్వశి శాపం వలన అర్జునుడు అజ్ఞాతవాసంలో శాపం ఆయనకు అదే మేలు చేసింది.

ఇద్దరు తల్లుల గర్భంలో కొన్నాళ్ళు పెరిగిన బలరాముడు యోగ మాయ ద్వారా లిరోహిణి గర్భం లోకి మార్పు ఎంబ్రియో ఇదీ చూసి ఎలా పుడతారు అండి మహాభారతం బ్రాస్ అని వెటకారంగా మాట్లాడుతారు.

Effortless reciprocal IVF అని ఈ మధ్య ఒక కొత్త కాన్సెప్ట్ వచ్చింది మీరు గనీ 3 నవంబర్ 2018 ఈనాడు పేపర్ తీసి అందులో ఒక అద్భుతమైన విషయం ఏమిటంటే అమెరికాలో ఇద్దరు యువతులు ప్రేమించి వివాహం చేసుకున్నారు. కదా! యువతులు నిజమే వాళ్ళిద్దరికీ పిల్లవాడిని అనాలనిపించింది కానీ ఇద్దరు యువతులు కదా ఎలా కంటారు ప్రకృతి ఒప్పుకోదు కదా! Bedford hospital in Texas వాళ్ళు చేశారు.

IVF ద్వారా ఎంబ్రియో కొన్నాళ్లు ఒక తల్లి గర్భంలో మరికొన్నాళ్లు ఇంకో తల్లి గర్భంలో పెరిగిన బిడ్డనుకన్నారు.

జరాసంధుడు పాత్ర జర అనే రాక్షస చేత సంధి చేయబడ్డాడు కాబట్టి జరాసంధుడు అయ్యాడు.

ఉమధ్య మోడన్ మెడిసిన్ లో Replantation surgery యాక్సిడెంట్లు జరిగినప్పుడు వారి శరీరంలోని ఏదైనా ఒక భాగం తెగిపోతే దాన్ని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళి సర్జరీ చేస్తే ఆ తెగిపోయిన భాగాన్ని శరీరానికి అతికించవచ్చు దాన్ని మళ్ళీ యదావిధిగా చేయవచ్చు.

1962 లో బోస్టన్ లో తెగిన చెయ్యిని అతికించారు, award కూడా పొందారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న వైసీపీ పాలన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రకాశంలో పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రకాశంలో పర్యటన అడుగడుగునా పోలీసులు అష్ట తగులుతూ ముప్పు తిప్పలు పెట్టి ఎమర్జెన్సీ రోజులు తలపించే విధంగా పోలీసులు రాజ్యం నడిచిందని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రకాశంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ పై జరిగిన ఆక్రమాన్ని స్వయంగా వెళ్లి పరామర్శించడానికి వచ్చిన లోకేష్ ను నానా ఇబ్బందులు పెట్టి పోలీసు అధికారులు సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మాజీ సామంత రాజు మాయల మరాఠీ విజయ్ సాయి రెడ్డి మెప్పుకోసం పోలీసు అధికారులు నానా తిప్పలు పడ్డారని, రాజ్యాంగం కల్పించిన పౌరుల హక్కులను హరించి పౌరులకు స్వేచ్ఛ లేకుండా ఆక్రమ అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షాలకి ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యం నైతిక విలువలను కాపాడిందని అందువలన జగన్ రెడ్డి స్వేచ్ఛగా పాదయాత్ర చేయగలిగాడు అంటే దానికి కారణం ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి విలువ ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని నాగ జగదీష్ అన్నారు. గతం మరిచి ముఖ్యమంత్రి ప్రజలకు ముఖం చూపకుండా తెరచాటు వేసుకొని ముల్లకంపలు అడ్డుపెట్టుకొని పోలీసులు 144 సెక్షన్ విధించి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తారని ముందే గ్రహించి గృహనిర్బంధాలు ఆక్రమ అరెస్టులు చేసి పౌరుల హక్కులకు భంగం కలిగిస్తూ అపహాస్యం చేస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేస్తూ ఎమర్జెన్సీ రోజుల తలపించే విధంగా జగన్ రెడ్డి పాలన కనిపిస్తుందని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ పార్టీలపై సోషల్ మీడియా లో పోస్టులపై సీబీసిఐడీ అధికారులు నోటీసులు జారీ చేస్తూ ఆక్రమ కేసులు పెట్టి ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను నాయకులను కార్యకర్తలను వేధిస్తూ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, జడ్జిలపై

అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు, ఉద్యోగ సంఘాల సలహాదారుల వెంకట్రామిరెడ్డి వారిపై ఎటువంటి చర్యలు ఉండవు ఎందుకంటే ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ అడుగులకు మడుగులు వేస్తూ ప్రతి పక్షాలపై దాడి చేయడానికి ఉపయోగపడతారని ఉద్దేశంతో వారికి కొమ్ము కాస్తున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు మనోభావాలను తెలపడానికి రహస్య ఓటింగ్ ద్వారా సిద్ధంగా ఉన్నారని ఇకనైనా జగన్ రెడ్డి ప్రజా కంటక పాలనకు స్వస్తి పలికి ప్రజారంజకంగా పాలన అందించి అభివృద్ధి సంక్షేమం పై దృష్టి పెట్టాలని లేకుంటే దమ్ముంటే ఎన్నికల కు సిద్ధం కావాలని నాగ జగదీష్ సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి బొడ్డేటి మురళి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సురేశ్‌తీష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో ఆగస్టు 26, 27, 28, తేదీలలో జరుగు భారతీ సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 26, 27, 28 తేదీల్లో సిపిఐ రాష్ట్ర మహాసభలు విశాఖపట్నంలో జరగున్నాయని ఈ మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్లు కరపత్రాలు విస్తృతంగా పంపిణీ చేయాలని, గ్రామాలలో పట్టణాలలో వాల్ రైటింగ్స్ వ్రాయడం ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సిపిఐ అనకాపల్లి జోన్ కార్యదర్శి వై.ఎన్.భద్రంఅన్నారు. ఆదివారం పట్టణంలో గుండాల సెంటర్ వద్ద సంబంధించిన వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా భద్రం మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల పక్షాన, నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కార్మికుల హక్కుల కోసం పోరాడే భారత కమ్యూనిస్టుపార్టీ అనిఅన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక నిరంకుశ విధానాలు ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచుతూ పోతుందని రైతులకు వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నదని పోరాటాలు చేయనిదే సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు డిగ్రీలు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులకు ఉపాధి కరువైందని కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం హామీలు తుంగలో తొక్కిందన్నారు.మన రాష్ట్రానికి రావల్సిన నిధులు నిలిపి వేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయిస్తున్నదని ప్రత్యేక హోదా ఇవ్వకపోగా ప్రత్యేక నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మివేస్తున్నదని దానిలో భాగంగానే మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కార్పొరేటర్ శక్తులకు అమ్మేస్తున్నారన్నారు. మతోన్మాదంతో దేశంలోని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఐకమత్యంగా ముందుకు సాగాలని కోరారు. రాష్ట్రంలో నియంతృత్వపాలన సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతంగా పన్నుల భారాలు మోపుతోందని ఇంటి పన్ను చెత్త పన్ను నీటి పన్ను బస్సు చార్జీల పెంపుదల కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని సామాన్యుడు నిత్యం వాడుకునే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుకుంటే కళ్ళు అప్పుజెప్పి ప్రభుత్వాలు చూస్తున్నాయని పేద ప్రజలు సామాన్య కుటుంబాలు జీవించే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పోరాడినది సమస్యల పరిష్కారం కావడం లేదని ప్రశ్నించడానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్రసమితిసభ్యులు కోన.లక్ష్మణ, అనకాపల్లిసీపీఐ కార్యవర్గసభ్యులు శ్రీరామసు.అబ్బులు,కోరిబిల్లి.శంకర్‌రావు,ముక్కాల.చిన్ని,ఆటోకార్మికులువాయిబోయిన.వెంకటేష్,చందకమంగరాజు,అదినారాయణఅప్పలరాజు,సురేష్ తదితరులుపాల్గొన్నారు.

ఆరిలోవలో ఉపకార్ సేవా సంస్థ కార్యాలయం ప్రారంభం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఉపకార్ సేవా సంస్థ సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయు నిమిత్తం కార్యాలయాన్ని ప్రారంభించామని ఉపకార సేవా సంస్థ, అధినేత కంచర్ల అప్పుతరావు అన్నారు. తూర్పు నియోజకవర్గం 12వ వార్డు నెహ్రూ నగర్ ప్రాంతంలో ఉపకార్ సంస్థ కార్యాలయాన్ని ఆయన కుటుంబ సభ్యుల తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకార సంస్థల ద్వారా చేయు కార్యక్రమాలను ఆయన వివరించారు. ప్రధానంగా పది రూపాయలకే భోజనం,చేయూత కార్యక్రమం లో ట్యూటర్ల ద్వారామంచినీటి సరఫర,పేదలకు నెలవారీ బియ్యం పంపిణీ, మెడికల్ హెల్ప్, విద్య అవసరాలు, వృద్ధాశ్రమం పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా అన్న సమారాధన కార్యక్రమాలు దేవాలయాలు చర్చి, మసీదుల,నిర్మాణాలకు ఆర్థిక సహాయం,రక్త సేకరణకు రక్తదాన శిబిరాలు, యువకులకు ప్రోత్సాహంగా క్రీడా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు,గర్భిణీ మహిళలకు సీమంత కార్యక్రమాలు పొష్టికాహారం. చిరు వ్యాపారులకు చేయూత నిరుద్యోగులకు ఉపాధి కల్పన వలు అంశాల ద్వారా ప్రజలకు సేవ చేయు నిమిత్తం ఈ కార్యాలయాన్నిప్రారంభించినట్లు తెలియజేశారు .ముందుగా యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పెదగదిలి, బాలాజి నగర్, ఆరిలోవ, టిఐసి పాయింట్, నెహ్రూ నగర్, చేరుకుని అనంతరం కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ సంఘాల నాయకులు,గ్రామ పెద్దలు యువకులు మహిళా సంఘాలు, కళాకారుల బృందాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు నరకం చూపిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రయాణికులే మా దేవుళ్ళని చెప్పుకుంటున్న ఎ.పి. ఎస్. ఆర్. టి. సి. వారు ప్రయాణికులను ముప్పు తిప్పలు పెడుతున్న విషయము. సిటీ బస్సులు నంబర్ 111A, 411, 211 బస్సులు విజయనగరం నుండి విశాఖపట్నం వెళ్లే బస్సులు తగరపువలస ఊర్లో నుంచి రాకుండా బై పాస్ పై నుంచి వెళ్ళిపోతున్నాయి. ఆర్టీసీ డిపో డిఎం ఆదేశాలు తగరపువలస సర్వీస్ రోడ్డు వెళ్ళమని ఉన్నప్పటికీ, బస్సులు బై పాస్ పై నుండి వెళ్లిపోతున్నాయి. ప్రయాణికులు చాలా ఇబ్బంది

పడుతున్నారు. అనిట్స్ కాలేజ్ వద్ద ఆపటం లేదు. విశాఖపట్నం నుండి విజయనగరం వెళ్లేటప్పుడు మాత్రం పెద్దపాలెం నుండి మూడు గుళ్ళు , తగరపువలస మీదుగా వెళుతున్నాయి. విజయనగరం నుండి విశాఖపట్నం వెళ్లేటప్పుడు మాత్రం అనిట్స్ కాలేజ్ వద్ద తాళ్ళ వలస వరకు టికెట్ తీసుకొన బస్సు ఆపడం లేదు. రోజు ప్రయాణించే ఉద్యోగస్తులు, ప్రయాణికులు, విద్యార్థులు మరియు ఎస్. ఆర్. ఐ. అనుపత్రి రోగులు చాలా అవస్థలు పడుతున్నారు. కావున ఆర్టీసీ అధికారులు వీరుపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. చెయ్య ఎత్తితే ఆపమని నిధానాన్ని ఆర్టీసీ వారు మరిచారా? ప్రయాణికులే మా దేవుళ్ళు అనే సూక్తులు మరిచారా! అని ప్రయాణికులు అనుకుంటున్నారు.

నెమిలిపించాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన సీతాంబిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ కృష్ణ పరమాత్మ జన్మించిన శ్రావణ బహుళాష్టమి తరువాత వచ్చిన ఆఖరి ఆదివారం రోహిణి, మృగశర నక్షత్రంతో కూడి ఉన్నందున మయూర నేత్రాలు (నెమలి ఫించాలు) అలంకరణ లో అనకాపల్లి శ్రీ సూకంబిక అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలంకరణ లో అమ్మవారిని తలకింది దర్శించుకుని పూజలు సమర్పించింది తరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రముఖ వేద పండితులు జాడ జగదీశ్వర శర్మ నేతృత్వంలో యాగం నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ యాధ్యాత్మిక కార్యక్రమాలు తమ



సిబ్బందితో వర్యవేక్షించారు.

పార్టీ కి కార్యాలయం ఓ దేవాలయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశములోనే అత్యంత విజయవంతంగా నడుస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అత్యంత ప్రజాకర్షక పార్టీగా బిజెపి నిలిస్తుందన్నారు. జేపీ నడ్డా, అమిత్ షా ల నిర్దయం మేరకు దేశంలో ప్రతి జిల్లాకి ఒక కార్యాలయని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతకు ముందు తాళ్లపాలెంలో బిజెపి కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పాన్‌గంటి అప్పారావు, ప్రధాన కార్యదర్శి లు వర్మ, చదరం నాగేశ్వరరావు, అసెంబ్లీ కన్వినర్ కరి రామకృష్ణ, గొంతిన భక్త సాయిరాం, మొల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 11వ వార్డు గాంధీనగర్ లో టీడీపీ వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 80 మందికి సభ్యత్వం ఇచ్చారు. అలాగే ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. 100 మంది ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా అధ్యక్షుడు ముగడ రాజారావు, తెదేపా నాయకులు కృష్ణంరాజు, ఒమ్మి అప్పలరాజు, మూది అప్పారావు, గాది సత్యం బాదురు బాలరాజు, లింగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ శ్రీ కనకదుర్గమ్మకు పసుపు కుంకుమ సమర్పించిన అనకాపల్లి కనకదుర్గమ్మ కమిటీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శతకం పట్టులో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రుల మహోత్సవాలు పురస్కరించుకొని సోమవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారికి పసుపు కుంకుమ ను ఆలయ కమిటీ నిర్వాహకులు సమర్పించారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు ముందు శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయం నుంచి పసుపు కుంకుమలు తెచ్చి విజయవాడలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి కి పసుపు కుంకుమ సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాదికూడా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరగాలని, ప్రజలందరినీ అమ్మవారు కాపాడాలని కోరుతూ అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పేవి రమణ. ఆలయ నిర్వాహకులు కాంద్రేగుల నాయుడు. పాలిమేర క్రిను. నూరిశెట్టి నర్సింగ రావు.కాంద్రేగుల రాజా. బుధ సంతోష్,ఆళ్ల మధు, సందీప్, నాయుడు, పి లమరశెట్ట సూర్య, బోడేడ సాయి తదితరులు పాల్గొన్నారు.

మెంతిపొడి వాడితే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది

ఈ రోజుల్లో వయసు సంబంధం లేకుండా.. డయాబెటిస్ సమస్య ఉబ్బంది పెడుతుంది. . ప్రపంచ జనాభాలో 11% మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనాల ప్రకారం ప్రపంచంలో దాదాపు 422 మిలియన్ల మంది డయాబెటిస్ బారిన పడ్డారు. షుగర్ కారణంగా..ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల మంది చనిపోతున్నారు. మన దేశంలో 20 -70 ఏళ్ల వయసుగల జనాభాలో 8.7% మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. డయాబెటిస్ ఒక్కసారి వచ్చిందంటే.. లైఫ్‌లాంగ్ దీనితో జీవించాల్సిందే. దీనిని కంట్రోల్ ఉంచకోవడం తప్పు.. పూర్తిగా తగ్గించలేం. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో లేకపోతే.. ప్రాణాతక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కిడ్నీ, గుండె, లివర్, కంటి సమస్యల ముప్పు ఎక్కువ అవుతుంది. షుగర్ కారణంగా.. కాళ్లు తిమ్మిర్లు రావడం, ఒళ్లంతా దురదగా ఉండటం, కాళ్ల వాపు వంటివి కూడా ఇబ్బంది పెడుతూ ఉంటాయి.

ఆయుర్వేద చికిత్స : డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి ఎన్నో మందులు అందుబాటులో ఉన్నప్పటికీ.. ఆయుర్వేదంలో షుగర్‌ను కంట్రోల్ చేయడానికి అద్భుతమైన ఔషదాలు ఉన్నాయి. ఆయుర్వేద వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో, అత్యంత ప్రభావవంతంగా దీన్ని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మరీ ముఖ్యంగా, ఆయుర్వేద ఔషదాల వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఆయుర్వేద వైద్యం ద్వారా షుగర్‌ను కంట్రోల్ చేయడమేకాకుండా, డయాబెటిస్ లక్షణాలూ తగ్గించవచ్చని నోయిడాకు చెందిన ఆయుర్వేద వైద్యురాలు కపిల్ త్యాగి అన్నారు. ఆయుర్వేదంలో కొన్ని పొదుల సాయంతో.. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించవచ్చని, ఇన్సులిన్ స్థాయిలను పెంచవచ్చని అన్నారు. అవేంటో చూసేయండి.

ఉసిరి పొడి.. ఉసిరిని ఆయుర్వేదంలో ఎన్నో శతాబ్దాల నుంచి వాడుతున్నారు. ఇది ఆయుర్వేదంలో అద్భుతమైన మూలిక. దీనిలో విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి ఉసిరి సమర్థవంతంగా పనిచేస్తుంది. ఉసిరికాయలో క్రోమియం పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. క్రోమియం, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతూ.. మీ శరీరంలో ఇన్సులిన్ సామర్థ్యాన్ని పెంచుతుంది. ఉసిరిలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ మెండుగా ఉంటాయి. ఇవి శరీరం.. ఇన్సులిన్‌ను గ్రహించేలా చేసి.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఉసిరి కాయలు ఎండబెట్టి, వాటిని పొడి చేసుకుని నిల్వ ఉంచుకోవచ్చు. ఈ పొడిని రోజూ ఉదయం గోరువెచ్చని నీటిలో వేసుకుని తాగితే మంచిది.

దాల్చిన చెక్క పొడి..

దాల్చిన చెక్క న్యాచురల్ బయోయాక్టివ్ కాంపౌండ్ దినుసు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ బ్యాక్టీరియల్ ,యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. టైప్ 2 డాయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి దాల్చిన చెక్క సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడి వేసి బాగా కలపండి. ఈ నీటిని ఖాళీ కడుపుతో తాగితే డయాబెటిస్ నియంత్రణలో ఉంటాయి.

మెంతి పొడి.. మెంతులను మనం చాలా వంటల్లో వాడతాం. మెంతులలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో గెలాక్టోమన్నన్ అనే ఎలిమెంట్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను పరిష్కరిస్తుంది. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను ఇది సంగ్రహిస్తుంది. మెంతుల్లో ఉండే 4-హైడ్రాక్సీసోలియూసీనే అనే అమినో యాసిడ్‌లో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటిని పెంచుతాయి. ఫలితంగా రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రెండు చెంచాల మెంతి గింజలను రాత్రి నీళ్లలో నానబెట్టి ఉదయం పూట తాగడం వల్ల రక్తంలో చక్కెర తగ్గుతుంది. లైదా, మెంతులను గ్రైండ్ చేసి గోరువెచ్చని నీటితో ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచిది.

మునగాకు పొడి.. మునగాకులో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీని ఆకులు, పువ్వులు, కాండం, మునక్కాడలోనూ ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. బ్లడ్ షుగర్‌ని కంట్రోల్ చేయడానికి సూపర్ హెర్బల్‌ల పని చేస్తుంది. మునగ ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. రక్తాన్ని శుభ్రపరచడంలో మునగ ఆకులు ఉపయోగపడతాయి. ఈ ఆకులను నీడలో ఎండబెట్టి, పొడి చేసి స్టోర్ చేసుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయం, ఈ పొడి గోరువెచ్చని నీటిలో వేసుకుని తాగితే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.

త్రిఫల.. త్రిఫల ఓ ప్రాచీన ఔషదం. దీన్లో యాంటీఆక్సిడెంట్స్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియా గుణాలున్నాయి. త్రిఫలను ఉసిరి, కరక్కాయ, తానికాయతో తయారు చేస్తారు. త్రిఫల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమన కలిగిస్తుంది. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఆయుర్వేదంలో ఔషదంలా వాడతారు. త్రిఫలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది శరీర ఆక్సిడేటివ్ స్ట్రెజర్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

గోధుమ గడ్డి వల్ల ఉపయోగాలు

గోధుమ గడ్డి రసాన్ని ఆహారం మరియు ఫిటినెస్ ఉన్నవారికి సూపర్ ఫుడ్ అంటారు. ఇది ఇటీవల మరింత ప్రజాదరణ పొందుతోంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచిది. ఇది మాత్రమే కాదు, ఇది ఆకలిని తగ్గించే, తక్కువ కేలరీల పానీయం కూడా. కాబట్టి ఇది ఆరోగ్యకరమైన ఆహారంలో చేర్చబడుతుంది.

గోధుమ జెర్మ్ నుండి తయారైన జ్యూస్ బాగా ప్రాచుర్యం పొందింది, ఎందుకంటే ఇది అత్యంత పోషకమైన ఆహారం, ముఖ్యంగా ఫైబర్ మరియు ప్రోటీన్లలో అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, సి, కె, ఇ మరియు బి కూడా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. గోధుమ గడ్డి అందరికీ అందుబాటులో ఉండదు కాబట్టి, గోధుమ గడ్డి పొడులు కూడా పెద్దమొత్తంలో లభిస్తాయి. ఈ పౌడర్ ఆరోగ్యానికే కాదు, ముఖ సంరక్షణకు, జుట్టుకు కూడా ఉపయోగపడుతుంది.

1. పీట్ గ్రాస్ స్మూతీ రెసిపీలు స్వీట్ స్మూతీస్‌కు నో చెప్పండి. ఈ గోధుమ గడ్డి పొడిని మీకు ఇష్టమైన స్మూతీలో కూడా కలపవచ్చు. మీకు ఇష్టమైన ఫ్రూట్ స్మూతిని తయారు చేసి, దానికి ఒక చెంచా గోధుమ గడ్డి పొడిని కలుపుకుంటే, సాధారణంగా చేదుగా ఉండే పండ్ల మొత్తాన్ని గోధుమ గడ్డి తగ్గిస్తుంది. ప్రధానంగా మీరు బరువు తగ్గాలనుకుంటే చక్కెరకు బదులుగా తేనెను వాడండి. ఇంత మొత్తం కలిపితే మీ ఎనర్జీ స్మూతి రెడీ. ఇది వ్యాయామానికి ముందు కూడా తినవచ్చు.

2. గోధుమ గడ్డి రసం మీకు తాజా గోధుమ గడ్డి లేకపోతే, మీరు దాని పొడిని కూడా ఉపయోగించవచ్చు, ఈ పొడిని ఉపయోగించడం కూడా సులభం. గోధుమ గడ్డి మరియు దాని పొడి మధ్య తేడా లేదు. ఒక టేబుల్ స్పూన్ గోధుమ గడ్డి పొడిలో యాపిల్, ఆరెంజ్, పైనాపిల్ లేదా అల్లం రసం కలిపి త్రాగాలి. ఫ్రూట్ జ్యూస్ మీకు నచ్చినది మరియు అందులో ఒక చెంచా గోధుమ గడ్డి పొడిని కలపడం మర్చిపోవద్దు.మరో చిట్కా ఏమిటంటే, ఖాళీ కడుపుతో త్రాగడం ఉత్తమం. ఈ గోధుమ గడ్డి రసం జీవక్రియను పెంచడమే కాకుండా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. పీట్ గ్రాస్ మాత్ వాష్ అశ్చర్యంగా ఉన్నా నిజం. అవును.. గోధుమ గడ్డిలో క్లోరోఫిల్ ఉంటుంది, ఇది బ్యాక్టీరియాను చంపుతుంది. కావిటీస్ మరియు ఇన్ఫెక్షన్స్ వంటి దంత సమస్యలను నివారిస్తుంది. దీన్ని మౌత్ వాష్‌గా ఎలా ఉపయోగించాలి మీ టూత్‌పేస్ట్ లేదా మౌత్ వాష్‌లో గోధుమ గడ్డి పొడిని జోడించండి. ఇది నోటి, చిగుళ్ళు మరియు దంత ఆరోగ్యానికి మంచిది.

4. పీట్ గ్రాస్ ఫేస్ ప్యాక్ గోధుమ గడ్డిలోని యాంటీఆక్సిడెంట్లు యాంటీ ఏజింగ్ లక్షణాలను కలిగి ఉంటాయి. వృద్ధాప్యంతో ముఖంపై వచ్చే ముడతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ముఖ సౌందర్యాన్ని పెంచుకోవడానికి వ్యాయామం చేసే బ్యూటీస్ ఈ గోధుమ గడ్డి పొడి ఫేస్ ప్యాక్ బై చేయండి. ఇది ముఖంపై మొటిమలను తగించడమే కాకుండా మంటను నివారించడంలో సహాయపడుతుంది. మీరు ఏదైనా ఫేస్ ప్యాక్ ఉపయోగిస్తుంటే, దానికి కొద్దిగా గోధుమ గడ్డి పొడిని కలిపి మీ ముఖానికి అప్లై చేయండి. ఇది వారానికి ఒకసారి ఉపయోగించవచ్చు. ఇది మీ చర్మాన్ని మెరిసేలా చేయడమే కాకుండా, మొటిమల సమస్యలకు కూడా బై బై చెప్పవచ్చు.

5. పీట్ గ్రాస్ హెయిర్ ప్యాక్ ముఖాన్ని జాగ్రత్తగా చూసుకున్న తర్వాత, జుట్టు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి. మీరు హెయిర్ ప్యాక్‌గా మీ జుట్టుకు గోధుమ గడ్డి పొడిని కూడా వేయవచ్చు. ఈ పొడిని నీళ్లలో మిక్స్ చేసి, పేస్ట్‌లా చేసి, రూట్ నుండి జుట్టు చివర వరకు అప్లై చేసి, పదిహేను నుండి ఇరవై నిమిషాల తర్వాత జుట్టును బాగా కడగాలి. ఈ హెయిర్ ప్యాక్ చుండ్రును బలపరుస్తుంది మరియు జుట్టు మూలాలను బలపరుస్తుంది.

6. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, గోధుమ గడ్డి రసం రక్తంలో చక్కెర స్థాయిలు హెచ్చుతగ్గులకు గురవుతాయని మీరు అందోళన చెందుతుంటే, గోధుమ గడ్డి రసం. మీకు కావలసిందల్లా! మీరు కనీసం 30 రోజుల పాటు ప్రతిరోజూ గోధుమ గడ్డి రసాన్ని తీసుకుంటే, మీరు మీ రక్తంలో చక్కెర స్థాయిలను చాలా చక్కగా తగ్గించుకోవచ్చని మీకు తెలుసా? అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులకు, ఇది ఖచ్చితంగా షాట్ ఫార్ములా.

7. పీట్ గ్రాస్ స్మూతీ దీని కోసం మీరు చేయాల్సిందల్లా మీకు ఇష్టమైన ఫ్రూట్ స్మూతీస్‌లో ఏదైన ఒకదాన్ని తయారు చేసి, దానికి ఒక చెంచా గోధుమ గడ్డి పొడిని జోడించండి. గోధుమ గడ్డి యొక్క చేదును తగ్గించడానికి మీరు పండ్ల మొత్తాన్ని పెంచవచ్చు మరియు చక్కెరకు బదులుగా తేనెను జోడించాలని గుర్తుంచుకోండి. ఇది మీ ఎనర్జీ బూస్టర్‌గా లేదా ప్రీ-వర్కౌట్ డ్రింక్‌గా పని చేస్తుంది!

8. పీట్ గ్రాస్ రసం రసం సాధారణంగా గోధుమ గడ్డి ఆకులతో తయారు చేయబడినప్పటికీ, బదులుగా గోధుమ గడ్డి పొడిని ఉపయోగించడం సులభం. ఇది అదే ప్రయోజనాలను ఇస్తుంది మరియు ఈ ప్రక్రియను చాలా సులభతరం చేస్తుంది. యాపిల్, నారింజ, పైనాపిల్ మరియు అల్లంతో చేసిన రసంలో ఒక చెంచా గోధుమ గడ్డి పొడిని కలుపుకుంటే సరిపోతుంది. మీరు మీ ఎంపికకు పండ్లను తగ్గించవచ్చు మరియు జోడించవచ్చు. ఈ జ్యూస్‌ని ఖాళీ కడుపుతో తాగడం, ముందుగా ఉదయం పూట, మీ జీవక్రియను వేగవంతం చేస్తుంది, ఇది బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది మరియు మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇది తాజవనక వ్యాధులను ఎదుర్కోవడంలో కూడా సహాయపడుతుంది ఇన్ఫ్లమేషన్ జర్నల్‌లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, గోధుమ గడ్డిలో క్లోరోఫిల్‌తో నిండి ఉండని నిరూపించబడింది, ఇది శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. గోధుమ గడ్డి రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు మొదలైన ఆటో ఇమ్యూన్ వ్యాధులను తగ్గించడానికి లేదా నయం చేయడానికి సహాయపడుతుంది.

నడక వలన ప్రయోజనాలు



స్థిరంగా పరుగెత్తడం వల్ల రక్తపోటు మరియు విశ్రాంతి హృదయ స్పందన రేటు తగ్గుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరుస్తుంది. కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్‌లను తగ్గిస్తుంది. నడుము చుట్టుకొలత మరియు శరీర కొవ్వు శాతాన్ని తగ్గిస్తుంది. ఈ ఆరోగ్య సూచికలను మెరుగుపరచడం వలన మీ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

కానీ రోజూ పరుగెత్తడం వల్ల స్ట్రెస్ ఫ్రాక్చర్స్, షిన్ స్పింట్లు మరియు మజిల్ టియర్స్ వంటి మితిమీరిన గాయాల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, పరుగెత్తడానికి బదులుగా వారానికి మూడు నుండి ఐదు రోజులు పరిగెత్తడం ద్వారా మీ శరీరానికి విశ్రాంతి మరియు మరమ్మతులకు తగినంత సమయం ఇవ్వవచ్చు.

1. బ్యాటిల్ రోప్స్ : బాటిల్ రోప్‌లు పూర్తి శరీర వ్యాయామాన్ని అందిస్తాయి. కార్డియోస్పిరేటరీ ఫిటినెస్‌ను మెరుగుపరుస్తాయి. అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. తాడును ఊపడం మొదట్లో తేలికగా అనిపించవచ్చు. కానీ క్రమంగా దాని కష్టం తెలిసి వస్తుంది. ఎక్కువ సమయంలో ఎంత మాత్రమూ చేయలేమని తెలుసుకుంటారు.

బ్యాటిల్ రోప్స్ వ్యాయామం ఎలా చేయాలి: రెండు చేతులతో రెండు తాళ్లను పట్టుకోవాలి. మీ పాదాలను, నడుమును వెడల్పుగా ఉంచాలి.

మీ భుజాలను వెనుకకు తిసుకురండి, మీ మోకాళ్లను కొద్దిగా వంచి, మీ కోరని నిమగ్నం చేయండి.

రెండు తాడులను ఏకకాలంలో భుజం ఎత్తు కంటే తక్కువకు స్వింగ్ చేయండి. ఆపై వాటిని మళ్లీ తగ్గించడం తాడుల వెంట అలగా కనిపిస్తుంది.

పీలైనంత త్వరగా తాడులను తిరిగి పైకి తీసుకురండి.

ఆపకుండా కదలికను కొనసాగించండి.

30 సెకన్ల పాటు, ఈ కదలికను కొనసాగించండి.

తరువాత, 30 సెకన్ల విరామం తీసుకోండి మరియు 3 నుండి 4 పునరావృత్తులు కోసం వ్యాయామం పునరావృతం చేయండి.

2. వాకింగ్ లంజ్ : వాకింగ్ లంజ్ అనేది స్థిరమైన ఊపిరితిత్తుల వ్యాయామం యొక్క వైవిధ్యం. స్టాటిక్ బాడీ వెయిట్ లుంజ్ చేసిన తర్వాత నిటారుగా నిలబడే స్థానంలో, మీరు ఇతర కాలుతో ఊపిరి పీల్చుకుంటూ ముందుకు నడుస్తారు. నిర్దిష్ట సంఖ్యలో పునరావృత్తులు కోసం వ్యాయామం పునరావృతం చేయాలి. కాలు కండరాలను బలోపేతం చేయడంతో పాటు, నడక ఊపిరితిత్తుల కోర్, హిప్స్ మరియు గ్లూట్స్‌ను కూడా బలపరుస్తాయి.

మీరు మీ పాదాలను భుజం-వెడల్పు వేరుగా ఉంచి నిటారుగా నిలబడి ఉన్నప్పుడు మీ చేతులను తుంటిపై ఉంచండి.

మీ మడమపై మీ బరువును ఉంచి, మీ కుడి కాలుతో ముందుకు సాగండి.

మీరు మీ కుడి మోకాలిని కిందికి దించినప్పుడు, అది లంజ్ పొజిషన్‌లో నేలకి సమాంతరంగా ఉండేలా చూసుకోండి.

పాజ్ చేయడానికి కొంత సమయం కేటాయించండి.

మీ కుడి కాలు కదలకుండా మీ ఎడమ కాలు మీద కదలికను పునరావృతం చేయండి.

ఊపిరితిత్తుల స్థితిలో, మీ ఎడమ కాలు నేలకి సమాంతరంగా ఉన్నందున పాజ్ చేయండి.

మీరు ఊపిరి పీల్చుకున్నప్పుడు, ప్రత్యామ్నాయ కాళ్ళతో ముందుకు నడుస్తున్నప్పుడు ఈ కదలికను పునరావృతం చేయండి.

3. స్విమ్మింగ్ : కేలరీలను బర్న్ చేసే అత్యంత ప్రభావవంతమైన పద్ధతుల్లో ఈత ఒకటి. స్విమ్మింగ్ కేవలం అరగంటలో 200 కంటే ఎక్కువ కేలరీలు బర్న్ చేయగలదు. ఇది నడక ద్వారా బర్న్ చేయబడిన మొత్తం కంటే రెట్టింపు కంటే ఎక్కువ. ఇది మీ ఎగువ శరీరాన్ని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

మీ ఛాతీ, కడుపు, చేతులు (ముఖ్యంగా మీ ట్రైసెప్స్) మరియు మీ పిపును టోన్ చేస్తుంది. వ్యక్తి మరియు మృదుత్వాన్ని మెరుగుపరచడంతో పాటు, ఇది శరీరాన్ని విస్తరించడం ద్వారా భంగిమను మెరుగుపరుస్తుంది.

4. ఇండోర్ రాక్ క్లైంబింగ్ : పూర్తి శరీర వ్యాయామంగా, ఇండోర్ క్లైంబింగ్ కార్డియో మరియు బలానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ వ్యాయామం మీ భుజాలు, ముఖ్యంగా మీ డెల్టాయిడ్‌లు మరియు మీ కండరపుష్టి మరియు ట్రైసెప్స్‌పై పని చేస్తుందిని క్లిష్టమైన క్లైంబింగ్ కదలికలు మీ చేతులు మరియు కాళ్ళు రెండింటినీ ఉపయోగిస్తాయి. ఇది మీ కోర్ ను ప్రేరేపిస్తుంది. ఇది తక్కువ ప్రభావంతో ఉన్నప్పుడు మీ కండరాలను బలపరుస్తుంది. మీ వశ్యతను మెరుగపరుస్తుంది. మీ గుండె మరియు ఊపిరితిత్తులను బలపరుస్తుంది. సమన్వయాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

5. ఎజిలిటీ ల్యాడర్ : ఎజిలిటీ ల్యాడర్ నిచ్చెన శక్తిని మీ స్నాయువులు, కీళ్ళు మరియు స్నాయువులను బలోపేతం చేయడం ద్వారా మీ వేగం, చురుకుదనం మరియు త్వరితతను మెరుగుపరుస్తుంది. అదనంగా, చురుకుదనం ఎజిలిటీ ల్యాడర్ చేయడం వల్ల ఒకరి మెదడు ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని కూడా అధ్యయనాలు సూచిస్తున్నాయి.

ఎజిలిటీ ల్యాడర్ ఎలా చేయాలి: ఈ కసరత్తులు చేయడానికి మీకు ఎజిలిటీ ల్యాడర్ అవసరం లేదు. సుద్దతో మీ చాకిలిపై ల్యాడర్ తరహాలో గీయాలి.

వార్మప్ కోసం: ట్రెడ్‌మిల్‌పై లేదా మీ పరిసరాల చుట్టూ ఐదు నిమిషాలు నడవడం ద్వారా శరీరం వేడెక్కుతుంది. ఇది మీ గుండె పంపింగ్ మరియు కండరాలను సిద్ధం చేస్తుంది. ఒక్కో అడుగు చేయండి. ప్రతి అడుగును చతురస్రంలోకి అడుగు పెట్టండి, మరొక చివరకి వెళ్లండి. తిరగండి మరియు మీరు ప్రారంభించిన చోటికి తిరిగి వెళ్లండి.

6. కెటిల్‌బెల్ స్వింగ్‌లు : కెటిల్‌బెల్ స్వింగ్‌ల యొక్క ప్రయోజనాలలో మెరుగైన కార్డియోవాస్కులర్ ఫిటినెస్, బలం మరియు శక్తి ఉన్నాయి. అధిక-తీవ్రత మరియు తక్కువ-ప్రభావ వ్యాయామం. ఈ వర్కౌట్‌లు గణనీయమైన సంఖ్యలో కేలరీలను త్వరగా బర్న్ చేయగలవు. ఇవి బిజి షెడ్యూల్‌లు ఉన్నవారికి సౌకర్యవంతంగా ఉంటాయి.

కెటిల్‌బెల్ స్వింగ్‌లు ఎలా చేయాలి: రెండు చేతులతో కెటిల్‌బెల్‌ను పట్టుకోండి. అరచేతులు మీకు ఎదురుగా, మరియు చేతులను నేరుగా క్రిందికి ఉంచి మీ పాదాలను భుజం-వెడల్పు వేరుగా ఉంచండి.

మీరు గాలి పీల్చేటప్పుడు, మీ కళ్ల మధ్య కెటిల్‌బెల్‌ను తీసుకురావడానికి మీ తుంటిని వెనక్కి నెట్టండి. మీ మోకాళ్లను కొద్దిగా వంచండి. స్ట్రెయిట్ బ్యాకను ఉంచండి మరియు వ్యాయామం అంతటా మీ కోరని నిమగ్నం చేయండి.

మీరు ఊపిరి పీల్చుకున్నప్పుడు, మీ శరీరాని నిలబడి ఉన్న స్థితిలోకి ఎత్తడానికి మీ గ్లూట్‌లను కుదించండి మరియు మీ తుంటిని ముందుకు నెట్టండి.

కెటిల్‌బెల్ నహజంగా మీ చేతులతో వెళ్లేంతవరకు స్వింగ్ చేయండి.

మీరు కెటిల్‌బెల్ ను పెంచుతున్నప్పుడు, మీరు దానిని భుజం ఎత్తులో లేదా భూమికి సమాంతరంగా ఉంచాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. కానీ మీరు మీ చేతి బలాన్ని ఉపయోగించకూడదు.

7. బర్పీస్ : బర్పీ అనేది ఒక సవాలుగా ఉండే వ్యాయామం. ఇది శరీరంలోని అనేక ప్రధాన కండరాల సమూహాలను ఏకకాలంలో పని చేయిస్తుంది. బర్పీ అనేది రెండు వ్యాయామాలు: పుష్-అప్ మరియు పైకి దూకడం. ఈ వ్యాయామం కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. పూర్తి శరీర వ్యాయామాన్ని అందిస్తుంది. కార్డియో ఫిటినెస్‌ను పెంచుతుంది మరియు కొవ్వును కాల్చేస్తుంది.

బర్పీస్ ఎలా చేయాలి: మీ పాదాలను భుజం-వెడల్పు వేరుగా మరియు మీ చేతులను మీ వైపుల ఉంచండి.

మీ చేతులను నేలపై ఉంచండి మరియు స్క్వాట్ పొజిషన్‌లో మిమ్మల్ని మీరు తగ్గించుకోండి.

ప్లాంక్ స్థానానికి తిరిగి రావడానికి, మీ కాళ్లను తన్నండి లేదా వెనక్కి తీసుకోండి.

స్క్వాట్ స్థానానికి తిరిగి రావడానికి, మీ కాళ్లను ముందుకు దుగు పెట్టండి.

మళ్ళీ లేచి నిలబడండి.

8. జంపింగ్ తాడు తాడు-ఆధారిత శారీరక శ్రమను దాటవేయడం లేదా దూకడం ఉత్తమమైన ఏరోబిక్ లేదా కార్డియో వ్యాయామ రూపాల్లో ఒకటి. ఇది చేయడం చాలా సులభం. అదనంగా, తాడును దూకడం వల్ల బరువు తగ్గడం, మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని పెంచడం మరియు స్థిమినా మరియు ప్లెక్టిబిలిటీని మెరుగుపరచడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నడక లేదా జాగింగ్ వంటి ఇతర శారీరక కార్యకలాపాల కంటే కొన్ని ఎక్కువ.

9. టబాటా జంపింగ్ స్క్వాట్‌లు టబాటా అనేది మీ హృదయ స్పందన రేటును పెంచే మరియు అనేక కేలరీలను బర్న్ చేసే హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్. టబాటా జంపింగ్ స్క్వాట్‌లు చేయడానికి: పీలైనంత తక్కువగా చతికిలబడటానికి ప్రయత్నించండి మరియు ఒక క్షణం ఆ స్థానాన్ని పట్టుకోండి. మీరు మీ కాళ్ళ నుండి ఉత్పత్తి చేయగలిగినంత ఎక్కువ శక్తిని ఉపయోగించి పీలైనంత ఎత్తుకు దూకండి. మీరు దూకడానికి ముందు మీ పాదాలు ఎక్కడ ఉన్నాయో అక్కడ త్వరగా ఉంచండి మరియు ప్రక్రియను పునరావృతం చేయండి.

10. బాక్సింగ్ బాక్సింగ్ అనేది ఒక అద్భుతమైన కార్డియో వ్యాయామం. ఇది గణనీయమైన మొత్తంలో కేలరీలను బర్న్ చేస్తుంది. కార్డియో బాక్సింగ్ వ్యాయామాలు ఇతర రకాల హృదయ వ్యాయామాల కంటే ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తాయి. ఫలితంగా, బాక్సింగ్ అనేక ఇతర రకాల వ్యాయామాల కంటే హృదయ బలాన్ని మరియు ఓర్పును మరింత ప్రభావవంతంగా అభివృద్ధి చేస్తుంది. చివరిగా మనికిలో... హృదయ సంబంధ వ్యాయామం యొక్క ప్రభావవంతమైన రూపం, రన్నింగ్ మీ కీళ్లను బలోపేతం చేయడం నుండి మీ మానసిక స్థితిని మెరుగుపరచడం వరకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. కానీ రన్నింగ్ కూడా మానసికంగా క్లిష్టిస్తుంది, ప్రత్యేకించి మీరు ఎల్లప్పుడూ అదే ప్రదేశాలను నడుపుతుంటే. కాబట్టి మీరు పరిగెత్తే మూడ్‌లో లేని రోజుల్లో, ఈ వర్కౌట్‌లను ప్రయత్నించండి.

స్పందనలో వచ్చే వినతులను వెంటనే పరిష్కరించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం లో వచ్చే అర్జీకేతర ధరభాస్తులను వెంటనే పరిస్కరించాలని, అర్హత పరమైన ధరభాస్తులు నిర్ణీత సమయం లోగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్ , జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కు 115 ధరభాస్తులు వచ్చాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సామాజిక, వ్యక్తిగత సమస్య లపై అర్జీలు అందజేశారు .గరుగుబిల్లి మండలం రావుపల్లి సచివాలయం పరిధి కొత్తపల్లి గ్రామస్థులు కొర్లాపు పకీరు దొర మరియు ఇతరులు పదకొండు మంది బలిజపేట మండలం గొరిపురం,నారాయణపురం గ్రామాలలో గల 20 ఎకరాలు కొండవాలు భూమిని గత 20 సంవత్సరాలుగా సాగుచేసుకున్నన్నామని పట్టాలు ఇప్పించాలని కోరారు. పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామానకు సర్పంచ్ బి. రాము నాయుడు మరియు రైతులు తమ గ్రామంలో పంటలను నాశనం చేస్తున్న పందుల నివారణ కు చర్యలు తీసుకొని పంటలను కాపాడాలని కోరారు. మక్కువ మండలం నంబర గ్రామకాపురస్తుడు తీర్ల నారాయణ సొబిల్లి పెదవలస రెవెన్యూ గ్రామ పరిదిలో గల తన భూమిని రికార్డులలో వేరొకరి పేరున నమోదు కాబదినదని, ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం పొందలేక పోయానని, రికార్డులు సరిచేయాలని కోరారు. కురుపాం మండలం జరాడ పంచాయతి సర్పంచ్ వూయక జ్యోతి, వైస్సర్పంచ్ ఆరిక రమేష్ తమ గ్రామానికి నీలకంటాపురం గ్రామం నుండి నిర్మించిన రోడ్డు కు కల్వర్టులు, రక్షణ గోడ నిర్మించలేదు, దీని కారణంగా ఆర్ టి సి బస్సులు గ్రామానికి రావడం లేదు కావున కల్వర్టులు, రక్షణ గోడ నిర్మించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు మరియు గ్రామంలో సి.హెచ్.డబ్బూ. ఉద్యోగిగా ఆరిక జయశ్రీవాని నియామకం పంచాయతీ సర్పంచ్ కు సమాచారం లేకుండా జరిగిందని, ఆమె నియామకం నిలుపుదల చేయాలని కోరారు. జరగ గ్రామంలో గల ఆశ్రమ స్కూల్ ను 2016 లో మొండెంకల్లు గ్రామానికి తరలించగా, 2018లో ముఖ్యమంత్రి వారి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం స్కూల్ ను మరలా వారి గ్రామానికి తరలించాలని సర్పంచ్ వూయక జ్యోతి, వైస్సర్పంచ్ ఆరిక రమేష్ కోరారు. గరుగుబిల్లి మండలం గిజబ గ్రామస్తుడు మత్స్య సంజీవరావు సర్వె నంబరు 164 -16 లో సాగుచేసుకుంటున్న యకరా భూమిలో 70 సెంట్లు మాత్రమే పట్టా యిచ్చారని మిగిలిన 30 సెంట్లుకు కుడా పట్టా ఇప్పించాలని కోరారు. గరుగుపల్లి మండలం కొతపల్లి గ్రామం చెందిన ఘలోకమ్మ భూమి ఉన్నదని రేషన్ కార్డు తొలగించారని , రేషన్ కార్డు ఇప్పించాలని కోరారు. బొబ్బిలి మండలం బొబ్బిలికి చెందిన విజయలక్ష్మి తన కుమార్తె సౌమ్యకు ఎ పి యస్ డబ్ల్యూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి, గరుగుపల్లి లో సీటు ఇప్పించాలని కోరారు. గరుగుబిల్లి మండలం చినగూడబ గ్రామానికి చెందిన టి. రమణమ్మ తన భర్త మరణించారని, భర్త పేరున గల జాబ్ కార్డు తనపేరున ఇప్పించాలని కోరారు. కొమరాడ మండలం గంగిరిగివలస పంచాయతీకి చెందిన వాలంటీర్లు మూడు నెలల జీతాలు బకాయిలు ఉన్నాయని, జీతాలు ఇప్పించాలని కోరారు. బలిజపేట మండలం చెల్లంపేట గ్రామం పి. సత్యనారాయణ వృద్ధాప్య పెన్షన్ కొరకు దరభాస్తు చేసుకొన్నారు. మక్కువ మండలం

యస్. ఆర్. పురం గ్రామానికి చెందిన గ్రీన్ మెంబెర్స్ గా పనిచేస్తున్న డి. రామన్నదొర మరియు ఇతరులు జీతాలు బకాయిలు ఇప్పించాలని అర్జీ అందజేశారు. సాలూరు మండలం పెదపాడుబనువురం నకు చెందిన కోట బుజ్జిబాబు ఒప్పంద కార్మికునిగా ఉద్యోగం కావాలని కోరారు. జి.యం. వలస మండలం కందులవానివలసకు చెందిన కందుల సింహాచలం అంగన్వాడి సహాయకురాలు ఉద్యోగం కొరకు దరభాస్తు చేసుకొన్నారు.

ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కిరణ్ కుమార్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట డైరెక్టర్ వై. సత్యం నాయుడు, , జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషద నియంత్రణ అధికారి ఏ.లావణ్య, , జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ట్రెజరీ అధికారి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విజేతలను అభినందించిన కలెక్టర్

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా నుంచి విజేతలుగా నిలిచిన వారికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు. ఈ నెల 13, 14 తేదీ లలో సీసా ఇంటర్నేషనల్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలను బాపట్ల క్రీడా వికాస కేంద్రం లో జరిగాయి. దేశ నలుమూల నుండి 300 మంది పాల్గొనగా జిల్లా నుండి ఆరుగురు వివిధ విభాగాల్లో ప్రతిభ కనపరిచారు. ప్రతిభ కనపరిచిన వారికి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్ ను అందజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ కఠోర దీక్షతో సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాక్షించారు. జిల్లా ఖ్యాతిని పెంపొందించాలని అన్నారు. విజేతలుగా నిలిచిన వారిలో డి. చినబాబు - 75 కేజ్ లో బంగారు పతకం, బి. జశింద్ర అండర్ - 11, బంగారు పతకం, ఎం. స్వరూప రాణి అండర్-16, వెండి పతకం, జ. జస్వంత్ సాయి అండర్-11, రజతపతకం. ఎ. కిరణ్ కుమార్ అండర్ -10, రజతపతకంసి.హెచ్ చిరంజివి అండర్-19, రజతపతకం సాధించరని శిక్షకుడు సాము ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా క్రీడాధికారి ఎస్.వేకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ఆరోపణ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి శూన్యమనే మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు విమర్శించారు పార్వతీపురం తెలుగుదేశం నాయకులు మజ్జి కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో స్థానిక జ్ఞాన కేంద్రంగా నూతనంగా తెలుగుదేశం కార్యాలయాన్ని అరుకు పార్లమెంట్ ఇంచార్జ్ గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్ వి బంజేదేవ్, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు మాట్లాడుతూ పార్వతీపురం చరిత్ర పునాది రాయి పడిందన్నారు. ఘనత వహించిన పార్వతీపురం జిల్లా కోసం 2004లో తెలుగుదేశం హయాంలో బీజం పడింది అన్నారు. అరకు పార్లమెంట్ నో రెండు జిల్లాల గా విభజించి పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు రెండు జిల్లాలు జోడు గుర్రాల జిల్లాలలో అను అభివృద్ధి పథంలో నడిపించుకునే విధంగా పార్టీని బలోపేతం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పార్టీలు ముందు ముందు మరిన్ని చమత్కారాలు చూస్తామన్నారు. రాష్ట్ర రాజకీయాలు కోల్డ్ స్టొరేజ్ లో ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి శూన్యమన్నారు. పదకాలు అమలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. కురుపాం మాజీ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి చేసిన అభివృద్ధి నాకు ఎక్కడా కనిపించడం లేదన్నారు. రాష్ట్ర పరిస్థితి అంతా అగమ్య గోచరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తారని జోష్యం చెప్పారు. ఆయన విజన్ ఉన్న వాయకుడు అని అభివృద్ధి కోసం ముందుగానే మ్యాప్ తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఇంచార్జ్ గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకి ప్రజలు పీద జరుగుతున్న కక్ష సాధింపు చర్యలు, అర్హులకు సంక్షేమ పథకాలు నిలిపివేస్తూ రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అధోగతి పాలు చేస్తున్నానని ఎద్దేవా చేశారు. ఈరోజు పార్టీ కార్యాలయం ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ కార్యకలాపాలను ఇక్కడి నుంచే ప్రారంభపుపుతాయన్నారు. నారా లోకేష్ ఆదివారం ప్రకాశంళం జిల్లా లో ఉన్న పలాస గ్రామానికి కార్యకర్తలు కలిసేందుకు వెళ్లిన లోకేష్ను రణ స్థలం వద్ద వాలుగు ఫ్రోర్స్ లను ఉపయోగించే ఉగ్రవాదుల, జర్రలిస్టుల, నారా లోకేష్ ను అరెస్టే చేయడం ఎవరికి తెలియకుండా పోలిసు లో ఎక్కించడం చాలా దారుణం అన్నారు. లోకేష్ పట్ల దౌర్జన్యంగా వ్యవహరించే వ్యవహరించేలా చేశారన్నారు. అది పార్టీ ప్రధాన కార్యదర్శి కె దిక్కు లేనప్పుడు సామాన్యుడి పరిస్థితి ఎలా ఉంటుంది అర్థం చేసుకోవలన్నారు. జగన్మోహన్ రెడ్డి అంతా అరాచక చర్యలు గొరంగా ఉన్నాయన్నారు. లోకేష్ము, చంద్రబాబును, అడ్డుకున్నట్లు ఆ రోజు పాదయాత్ర చేయకుండా జగన్మోహన్రెడ్డిని అడ్డుకుంటే ఈరోజు సీఎం అయ్యే వాడా హరి ఆరోపించారు. లోకేష్ అరెస్టులపై జిల్లా సమన్వయకర్త సాలూరు మాజీ ఎమ్మెల్యేలో పి బంజ్ దేవ్ మాట్లాడుతూ అరకు పార్లమెంట్ చాలా పెద్ద అన్నారు అటు ఒరిస్సా ఇటు తెలంగాణ

రాష్ట్రాల సరిహద్దులు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పరిపాలన సాగుతుందన్నారు. అటు ప్రజల్లో ఇటు గిరిజనుల్లో నాయకులను ఇబ్బందుల్లో పెడుతున్నారు. దీనిపై గిరిజన తండాల్లో అవగాహన కల్పించే ఈ పరిపాలనకు స్వస్తి చెప్తు ఉన్నారు. అధినాయకుడు చంద్రబాబు ఎవరికి టికెట్ వేస్తే వారిని గెలిపించుకునే నాలుగు నియోజకవర్గాలలో ఆయన చేతిలో పెడతామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు, తప్పుడు ప్రచారాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేశారన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. ప్రభుత్వం కబంధహస్తాల్లో ప్రజలు, నాయకులు, పత్రికా విలేకరులు కు సంకెళ్లు వేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి సంజీవులు మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గం, జిల్లా పూర్తిగా వెనుకబడి ఉందన్నారు.2014లో ఆశోక అయాం లో పార్వతిపురం ఎన్ని జిల్లా కేంద్రంగా చేయాలని అప్పట్లో టిడిపి ప్రభుత్వంలో అసెంబ్లీలో బిజం వేశామన్నారు. నాలుగు నియోజకవర్గాల్లో అభివృద్ధి పథంలో నడిపి నాలుగు నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ జయ కృష్ణ, కురుపాం నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వరి నాలుగు నియోజవర్గాలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కలక్టరేట్ వద్ద కార్మిక సంఘాల ఆందోళన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్లెల వెంకటరమణ ,యమ్మ ల మన్మధరావు,వి.ఇందిర, తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల విషయంలో దుర్మార్గం గా వ్యవహరిస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్యానికి పూర్వమే భారత కార్మిక వర్గం పోరాది ఆనేక కార్మిక చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. నేటి కేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, కార్మిక హక్కులు కాలరాస్తుందని దుయ్యబట్టారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా మార్చేసారని విమర్శించారు. ఈనెల 24,25 తేదీల్లో తిరుపతిలో కేంద్ర కార్మిక శాఖ సమావేశం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కార్మికుల శ్రేయస్సు పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పని ప్రదేశాల్లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ, రక్షణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తదితర నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ను సందర్శించిన విశ్రాంతి ఐ.ఏ.ఎస్ దువ్వూరి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విశ్రాంత ఐ.ఏ.ఎస్, రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు సోమవారం పార్వతీపురంలో పర్యటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంను, సబ్ కలెక్టర్ కార్యాలయంను తన సొంతేంద పర్యటనలో భాగంగా సందర్శించారు.1974 నుండి 76 సంవత్సరం వరకు పార్వతీపురం సబ్ కలెక్టర్ గా పనిచేసిన దువ్వూరి సుబ్బారావు గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. దువ్వూరి సుబ్బారావును జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ భావన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫోటోలు దిగారు. మంచి పాలను ప్రజలకు అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయాలని యువ ఐ.ఏ.ఎస్ లకు ఆర్.బి.ఐ మాజీ గవర్నర్ ఉద్భోధించారు. మంచి పాల వాదక్షులుగా ఉండాలని ఆకాక్షించారు. మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కోరారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ పాలనను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం

పార్వతీపురం మన్యం/పార్వతీపురం అర్బన్, (విశాఖ సమాచారమ్): పార్వతిపురం పురపాలక సంఘం, కొత్తవలస 4వ వార్డులలో, 8వ వార్డు పరిధిలో గల కొత్తవలస ప్రాంతంలో 2వ రోజున , ఎమ్మెల్యేలజలంగి జోగారవు పారర్యంలో కేపిఎం పాఠశాల ప్రాంతం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి జగన్ వైసీపీ ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలన కాలంలో చేసిన సహాయాన్ని మరొకసారి తెలియ చేస్తూ, అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారికి గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరి గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే కి ప్రజలు ఘనంగా స్వాగతం పలకగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నిండు మనసుతో ఆశీర్వదించి మళ్ళీ సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌర్వీరు, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏయేంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల నా, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్.దిలీప్‌కుమార్‌కు పీహెచ్‌డీ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.దిలీప్‌కుమార్ వర్మ సిద్ధాంత వ్యాసం "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ డైనమిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఏఎంఎస్ఐ బేస్డ్ విండ్ ఎనర్జీ సిస్టం" జెఎన్‌టియుకె ఆధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. ఎస్.దిలీప్‌కుమార్ వర్మ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె డైరెక్టర్, అకడమిక్ అడిట్ ప్రొ.సిహెచ్.సాయిబాబు మరియు కమిళనాడు రాష్ట్రం వెల్లూరులోని విట్ యూనివర్సిటీ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.వై.ఎబులేసు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

రెగ్యులర్ డీడీను నియమించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఐటీడీఏ కు రెగ్యులర్ డీడీను నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్, సాయిబాబా డిమాండ్ చేశారు.తరువున కోరుకున్నం.నిన్నటి వరకు ఒక ఎంపీడీవో ను డీడీ స్థానంలో ఉంచిన రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ఇప్పుడు అంతకంటే స్థాయి తక్కువైన ఒక సహాయ గిరిజన సంక్షేమ శాఖ అదికారి(ఎ టి డబ్బ్యూ)ని డీడీ గా నియమించాలని ఆలోచన చేయడం సరైంది కాదని గిరిజన సంక్షేమ సంఘం తరుపున అభిప్రాయ పడుతూ మాత్మసంస్థ కు చెందిన ఒక డీడీ స్థాయి అదికారిని పార్వతీపురం ఐటీడీఏ కు రెగ్యులర్ డీడీ గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి గిరిజన సంక్షేమ సంఘం తరుపున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

జయహోరధ సారథి ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): లారీ డ్రైవర్ల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన జయహో రధ సారధి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవ కార్యక్రమం ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు యేలేటి వాసు సారథ్యంలో సోమవారం అచ్చంపేట సెంటర్లో వున్న కార్యాలయంలో వైభవం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వాసు మాట్లాడుతూ సమాజానికి అత్యవసర, నిత్యావసర సరుకుల రవాణా లో కీలక పాత్ర పోషించే డ్రైవర్లకు, క్లీనర్లు కు గౌరవ ప్రదమైన గుర్తింపు తీసుకు రావడమే జయహో రధ సారధి ముఖ్య లక్ష్యంగా పని చేస్తుందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ సంస్థ కు అంకితభావం కలిగిన డ్రైవర్లు , క్లీనర్లు సభ్యులుగా ఉన్నారు అని చెప్పారు. డ్రైవర్లు, క్లీనర్లు సంక్షేమ కోసం తమ సంస్థ పరిధిలో సహాయ సహకారాలు అందిస్తున్నామని. దానికి తోడుగా ప్రభుత్వం కూడా సుందించి డ్రైవర్లు క్లీనర్లు సమస్య లు పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డి.రాఘవ, కార్యదర్శి వి. భూపతిరాజు, జాయింట్ సెక్రటరీ ఏ.కామరాజు, ట్రెజరర్ ఎం.ఎన్.వి.కిషోర్, వి .కాంతారావు, పి.లక్ష్మణ్ రావు, జ. నారాయణ, సి. హెచ్. విజయ కుమార్, డి.అప్పారావు, బి.జయబాబు మొదలగు కమిటీ మెంబర్లు , తెలంగాణ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

వి.శివజాహ్నవికి పీహెచ్‌డీ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు వి.శివ జాహ్నవి సిద్ధాంత వ్యాసం "సింథసిస్ ఆఫ్ టోపోలిటిన్ (IV) ఆక్సైడ్ నానోపార్టికల్స్ వై సోల్ జెల్ మెథడ్ ఫర్ హైఫ్రీక్వెన్సీ అప్లికేషన్స్" జెఎన్‌టియుకె ఆధికారులచే ఆమోద ముద్ర పొందినది. తమకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫిజిక్స్ విభాగంలో లభించినది. శ్రీమతి వి.శివ జాహ్నవి తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్టంలోని జివిపి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.సుమంత కుమార్ త్రిపాఠి మరియు విశాఖపట్టంలోని నావల్ సైన్స్ & టెక్నలాజికల్ లాబోరేటరీ (NSTL)కి రిటైర్డ్ సైంటిస్ట్-ఏఫ్ డా.ఏ.వి.ఎస్. రామలింగేశ్వరరావు గార్ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

అలరించిన శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయము నందు జరుగుతున్న వైష్ణవ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకుని ఆలయం వద్ద స్థానిక భక్తుల సహకారంతో చిన్నారులచే శ్రీకృష్ణ వేషధారణ పోటీలు వైభవంగా జరిగాయి. ఐదు సంవత్సరముల లోపు చిన్నారులతో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ వేషధారణ రాధిక వేషధారణలో అహుతలను ఆకట్టుకున్నాయి శ్రీకృష్ణ జనన వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ ఆదర్శ హై స్కూల్ కి చెందిన r చేతన్. లక్ష్మి హరిణిశ్రీ కు ప్రధమ తృతీయ బహుమతులు పొందగా సిహెచ్ దృతి. ద్వితీయ బహుమతి అందించారు

ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా గణపతి నవరాత్రి మహోత్సవ భక్త బృందం సభ్యులు చెరుకుపల్లి సత్యనారాయణ. శ్రీనివాస్. శ్రీకాంత్. పైండా రమా భాస్కరరావు కార్యనిర్వహణాధికారి సిహెచ్ వి రమణమూర్తి అర్చకులు విజయ జనార్దనాచార్యులు వింజమూరి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు కార్యాలయం లో ఆగస్టు 22న జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపిఎస్ గారు "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో తక్షణమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి 11 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి, వారం రోజుల్లగా ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించి, జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదికలు పంపాలని అధికారులను జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్, ఆర్ డి శ్రీరాములు, ఎస్ఇ దినకర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె కాకినాడ ప్రాంగణంలో సోమవారం ఉదయం విసి కార్యాలెస్ హాలు నందు యూనివర్సిటీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతమైనందుకు డైరెక్టర్‌లు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బందితో గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతమైనందుకు డైరెక్టర్‌లు, యుసికె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఫోటోగ్రాఫర్స్, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మరియు విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి పునాది రాయి వేసిన వ్యవస్థాపక ఉపకులపతి ప్రొ.అల్లం అప్పారావుకి, వేడుకలకు విశిష్ట అతిథులుగా విచ్చేసిన మాజీ ఉపకులపతులు ప్రొ.జి.తులసి రాం దాస్, ప్రొ.వి.ఎస్.ఎస్.కుమార్ గారు, ప్రొ.ఎం.రామలింగరాజు, ఇన్‌చార్జి ఉపకులపతులు ప్రొ.బి.ప్రభాకరరావు, ప్రొ.ఎన్.రామకృష్ణారావుకి, మాజీ రెక్టార్‌లకు, మాజీ రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. యూనివర్సిటీ అభివృద్ధికి కరింత సహకారం అందించాలని అధికారులను, అధ్యాపకులను, బోధనేతర సిబ్బందికి సూచించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అంకురార్పణ చేస్తే ఆయన తనయుడు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు యూనివర్సిటీ మరింత అభివృద్ధిపథంలో పయనింపజేసేలా కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్ర విద్యాశాఖామాత్యులు బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి గారు తమ వంతు పూర్తి సహకారం అందిస్తున్నారు. జెఎన్‌టియుకెలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. అనుబంధ కళాశాలల పటిష్టతకు విశ్వవిద్యాలయం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. త్వరలో జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవ భవనం, వసతి గృహాలు, రోడ్లు & డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డిఏఏ ప్రొ.సిహెచ్.సాయిబాబు, డిఏఏ ప్రొ.కెవిఎన్‌ఎస్.మురళీకృష్ణ, డిఇ ప్రొ.వి.బాలకృష్ణ, ఆర్&డి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర, చీఫ్ ఇంజినీర్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపిమెంట్ డైరెక్టర్ ప్రొ.వి.శ్రీనివాసులు, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, ఇంకుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.కెవిఆర్.మూర్తి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ & ట్రీవెన్షన్ ప్రొ.ఎం.స్వరూప రాణి, డిపి ప్రొ.ఏ.కృష్ణమోహన్, ఐక్యూసిసి డైరెక్టర్ ప్రొ.ఎన్.బాలాజి, డిపిఎం స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, యుసికె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.కె.మీరాసాహెబ్, సిఇ డా.కె.వెంకటరెడ్డి, ఎన్‌ఎసిఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్, విభాగ ధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిడగల్లు కిడ్నీ రోగానికి చికిత్స చేయించండి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలం, నిడగల్లు గ్రామాన్ని పట్టి పీడిస్తున్న కిడ్నీ రోగానికి చికిత్స చేయించాలని జనసేన పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం ఆ పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ,బంటు శిరీష,నడుపురు శ్రీను,నెయిగాపుల సురేష్,రెడ్డి శివ,శరత్, రాజన రాంబాబు, రాంబాబు, నిడగల్లు జనసైనికులు, పి. శ్రీనివానరావు, బి. వెంకటరమణ, సంతు,వెంకటేష్,మాధవ తదితరులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి నిడగల్లు గ్రామానికి సంబంధించిన కిడ్నీ సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నిడగల్లు గ్రామాన్ని సందర్శించామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలు తమ దృష్టికి teeసుకొచ్చారన్నారు. గతంలో నిడగల్లు గ్రామంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో 400 మంది వైద్య పరీక్షలు చేసుకోగా అందులో 120 మంది కి కిడ్నీ సమస్య ఉన్నట్లు తేలింది అన్నారు. ఇప్పటికే 10 మంది వరకు మృత్యువాత పడగా, 20 మంది వరకు డయాసిస్ పొందుతున్నట్లు తెలిపారు. పదిమంది వరకు కిడ్నీ రోగంతో చనిపోయార న్నారు. ఇప్పటికీ ఇద్దరికీ పూర్తిగా కిడ్నీలు పాడయ్యాయిన్నారు. బాధపడుతున్న వారికి కనీసం పింఛన్ కూడా ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అంతేకాక గ్రామంలో మరి కొంతమంది వ్యక్తులు కిడ్నీ వ్యాధి సోకక ముందే, దాని మూలాలు తెలుసుకొని చికిత్స ఇప్పించి వారికి న్యాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దీనిపై చర్చలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అర్జున్ ముండా కు ఘన స్వాగతం పలికిన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, (విశాఖ సమాచారమ్): సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామానికి ఫిరంగి దాడి అయి 100 వ సంవత్సరం అయిన సందర్భంగా విచ్చేసిన గౌ" శ్రీ అర్జున్ ముండా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి కి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి, విశాఖపట్నం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు మురళీమోహన్ రాజు,ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో సీతారామరాజు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు తుర్రం ఆకోక, మహిళల మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్యనారాయణమ్మ, రమణారెడ్డి, మరియు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

బూడితో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరిన సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ అధ్వర్యంలో పిఠాపురం విచ్చేసిన ఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు గారిని కలిసి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 5, గ్రేడ్ 6 మరియు సమస్యలను పరిష్కరించాలంటూ కోరినారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పిప్పర్తి నిఖిల్ కృష్ణ.ద్వారాపు రెడ్డి, తాతాజిరావు, మహబూబ్ బాషా , వెంకట్, వీరబాబు.స్వామి, శేషారి, మల్లికార్జున పాల్గొన్నారు.

టి "ధే" పి. ప్రతిపక్ష పార్టీలో గ్రూపు రాజకీయాలకు కుంపటి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలకు కుంపటి రాజుకుంది. గురుశిష్యుల మధ్య నెలకొన్న యుద్ధం ప్రత్యక్ష యుద్ధంగా మారుతోంది. పార్టీలో ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు పరిస్థితి ఏర్పడింది. ఇంతవరకు జిల్లా పార్టీకి సంబంధించి ఏకైక కార్యాలయం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ నివాసం ప్రకృనే ఉండేది. అక్కడినుంచి పార్టీ కార్యకలాపాలు కొనసాగుతూ ఉండేవి. అయితే ఇంతవరకు నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రూప్ రాజకీయాలు అనూహ్యంగా తెరపైకి వచ్చాయి. మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మధ్య రాజకీయ విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. సోమవారం మాజీ మంత్రి పులిచెర్ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని కొత్తగా ప్రారంభించారు. అరుకు పార్లమెంట్ పార్టీ అధ్యక్షురాలు గుమ్మిడి సంధ్యారాణి , మాజీ ఎమ్మెల్యే ఆర్ ఏ బంజ్ దేవ్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిరి చిరంజీవులు, పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ, కురుపాం నియోజకవర్గం ఇంచార్జ్ తోయక జగదీశ్వరి సమక్షంలో కొత్తగా నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ జగదీష్ వర్గీయులు హాజరు కాలేదు. ప్రతిపక్ష పార్టీలో గ్రూపు రాజకీయాలు బ్రతికే ఎక్కినట్లు అయింది. మరో ఏడాదిలో సాధారణ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో జిల్లా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. పార్టీ అగ్ర నాయకుల మధ్య తాజా గ్రూప్ రాజకీయాలతో కార్యకర్తల్లో అయోమయం అందోళన నెలకొన్నాయి. ముమ్ముందు ఈపరిస్థితి ఎటు దారి తీస్తుందోనని అందోళన వ్యక్తం చేస్తున్నారు.మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ ల మధ్య మాటలు యుద్ధం గత కొద్దిరోజులు గా కోన సాగుతుంది.ఒకరి పై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించు కుంటున్నారు.

ఈవల: దాహం - చిక్కడం: గిల్లడం

నోటిమీద వేలుపెట్టి వారించాను మాట్లాడొద్దని. స్థితస్ప్రుఫత్ చూస్తున్నాను. బాగా గాలి పీల్చుకొమ్మని, అప్పుడు మాట్లాడకొడదని ముందే హెచ్చరించాను. అయినా వినదు ఈ మామ్మ. మాట్లాడ్డం ఒక వ్యసనం తనకి.

అప్పటికే హాస్పిటల్లో చేరి నెలరోజులు దాటిపొయింది. ఈసారి ఎలాగైనా బేబులెక్కెం చెయ్యాలి. పాపం, ఎన్నాళ్లని ఇలా పడిగాపులు పడుతుంది? బీపీ తగ్గలేదని, సుగర్ కంట్రోల్‌వల్లలేదని అలా నానుస్తున్నాం. అవి తగ్గకపోతే ఆర్గాన్లకి వాల్లు అనుమతించరు.

చూడటం అయింది. స్థెతస్కొప్ వెవుల్లోంచి తియ్యగానే 'ఎలగుంది? అంతా కియారైపొయిందా?' అనడిగింది.

ఒక్క క్షణం ఆ కళ్లలోకి చూస్తే నవ్వొచ్చింది.

'అంతా బానేవుందిగానీ చుట్టల సంగతేంటి?' అన్నాను నవ్వుతూ.

'మానినేనూ? నువ్ సెప్పినకాణ్ణుండి సత్తెమొ నికంగ మరి ముట్టనేదు!' అంది కళ్లు వెడల్పు చేసి.

'అబద్దాలాడకు. నువ్వు ఇంకో ముసల్ది కలిసి ఎదురెదురుగా చుట్టలు ముట్టించుకోడం నే చూసాను. ఇలా అయితే ఇక ఎప్పటికీ అపరేషన్ అవ్వదు! ఆ తరవాత నీయిష్టం!' అంటూ చీకట్లో బాణం వేశాను. కానీ అది తగిలింది.

తను కూర్చున్న బల్లని నా కుర్చీకి దగ్గరగా జరుపుకుని నా ముందుకి వంగి, రహస్యంగా 'బావా! వజ్జం తినిసిం తరవాత ఇంత గొద్డి.. సి...న్న ముక్కెలిగిస్తాను, రొండు సుట్టు పీల్చీసి, గోడకి రాస్సి, సిక్కంలో దాచేస్తను! సత్తెం! సీమీదొట్టు!' అనేసి, బొడ్లో దోపిన చిక్కంలోంచి ఒక చిన్న చుట్టముక్కని బయటికి తీసి చూపింది, మళ్లీ వెనక్కి జరిగిపొయింది.

'చూడు మామ్మా! నేను మంచివాణ్ణే! నీకెలాగైనా అపరేషన్ చేయించేసి పంపేద్దామనే చూస్తున్నాను. కానీ ఇంకొకాయన ఊరుకోడు, ఇలా చుట్టలవీ కాల్చినని తెలిస్తే ఇంటికి పంపించేస్తాడు. అనక నీయిష్టం!' అంటూ బెదిరించడానికి ప్రయత్నించాను.

కానీ అలాంటి వాటికి లొంగే రకం కాదు తను.

ఈ నెలరోజుల్లోనూ తనకన్ని సంగతులూ తెలిసిపొయాయన్న విషయం మాకే తెలీదు. ఈ డిసార్జ్‌మెంట్ మొత్తానికీ నేనే హెడ్ అన్న సంగతి తనకెవరో ముందే చెప్పేశారు.

'నువ్వే పెద్ద డాబ్రువంట? నువ్వు సెప్తే భాయం చేసేత్తారనిసి నీకాడికే ఎల్లమంది నరునులమ్మ!' అంటూ నా హోదాని గుర్తుచేసింది.

తక్కువది కాదు. ఈ హాస్పిటల్ వ్యవహారాలన్నీ బానే బెదిసిన పట్టేసింది.

ఇక చేసేదేంలేక ఫెల్ రాస్తూ అడిగాను..

'ఇంత తెలివితేటలున్నదానివి ఆ పాడలవాటు మానుకోలేవా?'

'ఏటి సేత్తం బావూ! ఉట్టుకుట్టి ఆకలి పుడతాది. లెగ్గానే ఏటీ వొండుకు తిన్నేం కదా? టీ తాగుదారంటే మాయదారి రోగం గేపకీ ఉన్నాది! సిన్న సుట్టముక్క వోట్లో పడీసుకుంటే ఆకలదే సచ్చిపొద్ది!'

ఆటువంటి సమాధానం నేనన్నలు ఊహించలేదు. పాపం కదా?

'రేపుదయం ఏడింటికల్లా సిద్ధంకో, అల్లుడా ఇక్కడుండాలి, హాస్పిటల్లో. ఒకవేళ అవసరమైతే రక్తం అదీ ఇవ్వాల్సొస్తే ఉండాలి కదా?' అన్నాను రాయడం ఆపి.

'ఏవలా రారు బావూ! అంతపాటోల్లెవరూ నేరు! ఏదొ కూలినాలి సేనుకునీ బతికీవోల్లే అందరూనూ! నువ్వే ఏదోటి సూదాల! పాసీ బెజ్జు కానీసి ఎక్కించేత్తానంటే కానేద్దారి!' అంటూ చిక్కం విప్పబోయింది. ఖర్చు! అందులోంచి డబ్బులవీ తీస్తుందనుకుంటానిప్పుడు!

కోపంగా చూసి 'ఏటి కానిసి ఎక్కించిడానికి ఇదేవన్నా పాల సేకట్టనుకున్నావా? బ్రధ్ధ! మనిసి నుంచే వస్తాది. ఇచ్చివోల్లెవరూ నేపోతే అపరేసనాపొద్ది! అనేశాను.

'అంగంటేలా బావూ! పాసి మా బొట్టినట్టుకొచ్చీదా?' అంటూ ఆశగా 'బొట్టెందుకిస్తుంది? ఆడవాళ్లకే నెలనెలా బ్లోద్ద రక్తం పోతూవుంటుంది కద మామ్మా? ఇక వాళ్లెలా ఇస్తారు? మీ అల్లుణ్ణి రమ్మను పాసి?' అన్నాను అర్థమయ్యేలా చెప్పడానికి ప్రయత్నిస్తూ.

'మగోల్లంటే కాయకష్టం చేసేవోల్లు కద బావూ! బెడ్డనీ నాగేస్తే ఈక్షెన్ అయిపోతారనిసి!'

ఇది తనమాటే కాదు. దాదాపుగా అందరి ఆలోచన విధానం ఇలానే ఉంటుంది.

'నరే అయితే, మీ ప్రెసిడెంటుకి చెప్పి ఎవరైనా మనిషిని పంపించమని చెప్పు!' అన్నాను.

'ఆడా? ఆ గొల్లిగాడు ఏటీ సాయం సెయ్యడుగానీ, ఎవలో ఒకల్ని నాను రప్పించాల్నే బావూ! అపరేసన్ మాత్రం ఆపిక!' అంటూ బతిమాలింది.

నిజానికి తనకి కావలసిన రక్తం నిల్వలు సరపడినంత హాస్పిటల్లో ఉంటాయి. కానీ ఎవరైనా బాధ్యతాయుతమైన వ్యక్తిని బయట ఉండాలన్నదే నా ఉద్దేశం. లేకపోతే ఏ వెధవ ఎప్పటికీ రాడు. వాళ్లకేదైనా నమస్య వస్తే అనాథల్లా వదిలేస్తారు! చాలా కష్టమనిపిస్తుంది వాళ్లని చూస్తే!

ఈ ప్రభుత్వ పథకాలవీ లేకపోతే ఈమాత్రం వైద్యం కూడా అందకుండా ఎప్పుడో పోతారు.

అనుకున్నట్లే మర్నాడు అల్లుడు, ఇంకో కుర్రాడు కలిసి వచ్చారు. ఆ పక్కనున్నవారు తనని తాను పవన్ కళ్యాణ్ అనుకుంటున్నారన్న విషయం నాకు చాలాసేపటి తరవాత అర్థమైంది. ఎలా ఏడిస్తేనేం, అవసరమైతే రక్తదానం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నట్లు సంతకం మాత్రం చేశాడు.

'ఏంతసేపుండాలంకుల్ హాస్పిటల్లో?' అన్నారు మా రెండోవాడిలా!

ఓరి నీ స్టైల్ తగలెయ్యా! నన్ను దైమడుగుతున్నావా?

'రేపుదయం వరకూ ఉండాల్సిందే! సంతకం పెట్టేసి పాపాదామునుకున్నావా ఏం? ముసల్దాన్ని వదిలేసి మీరిద్దరూ చేసే రాచకార్యాలేం ఉన్నాయి? ఇక్కడుండేటట్టయితేనే చేస్తాం. లేకపోతే ఆపేస్తా!' అంటూ బెదిరించాను.

వాళ్లకి నా కాన్డిష్ట్ లో ఉన్న అసలు పాయింట్ అప్పుడు బోధపడింది. ఎలాగైతేనేం ఒప్పుకున్నారు.

మొత్తానికి ఆరోజు ఓటిలోకొచ్చింది. పాపం, ఎటు పడుకోవాలో తెలీక తలటూ, కళ్లిటూ పెట్టి పడుకోబోయింది. మా అందరికీ నవ్వొచ్చి, మళ్లీ సరిగ్గా పడుకోబెట్టాం. భయంతో అటూఇటూ తెగ కదిలిపోతోంది.

'ఓయ్ మామ్మా! ఇదేవఉన్నా డబల్ కాటనుకున్నావా? కిందపడతావు ఎక్కువగా కదిల్తే! అలా పడుకో అంతే!' అని బీపీ కఫ్ కట్టాను. బీపీ చూస్తే కాస్త ఎక్కువగా ఉన్నట్లనిపించింది.

'భయపడుతున్నావా మామ్మా? కంగారుపడకు. బీపీ పెరిగిపోతుంది!' అన్నాను తన అరచేతిని షేకోహెండిచ్చినట్టు పట్టుకుని.

'నువ్వుండగా నాకేటి బయ్యం? మీరే దేవుల్లు! నబ్బుగుంద సేసీయండి బావూ! మరింకేటి నేకుంటా అన్ని తీసియండి!'

'ఏవన్నీ తీసెయ్యాలి? పేగులైనా ఉంచమంటావా అవి తీసెయ్యమంటావా?' అంటూ నవ్వించే ప్రయత్నం చేశాను. అలావేస్తే బీపీ మళ్లీ మామూలవుతుందని.

అనుకున్నట్టే నార్మల్ బీపీ చూపించింది. వెంటనే అనెస్థీషియా ఇవ్వడం, పొజిషన్ పెట్టడం చకచకా అయిపోయాయి.

మత్తు కావలసిన లెవెల్ వరకూ వచ్చిందోలేదో పరీక్ష చెయ్యడానికి భుజం నుంచి నన్నగా గిల్లడం మొదలెడతాం. ఇలా గిల్లాన్ లేదో వెంటనే 'ఓలమ్మో ఓలమ్మో చిక్కిసినావు బాబో!' అంటూ అరిచింది.

'ఓర్నీ, ఏంటిమామ్మా? ఇంతోటి నొప్పికే? తాతయ్యొప్పుడూ గిల్లలేదా నిన్ను?' అంటూ మాటు తోకొకటి వేశాను. ఇంకొంత కిందకెళ్లి, పక్కటెముకల దగ్గర గిల్లి 'ఇప్పుడూ? నొప్పుందా?' అనడిగాను.

కాస్త తక్కువగా ఉందంది. ఇంకాస్త కిందన గిల్లి మళ్లీ అడిగాను..

'చిక్కావెటి?' అంది అయోమయంగా మొహంపెట్టి. అంటే ఆ లెవెల్ వరకూ మత్తు వచ్చేసిందన్నమాట. ఇక మొదలెట్టమని సర్దనమ్మ వైపు తిరిగి 'మందగ చేస్కోండి మేడమ్! ఇక మిమ్మల్లెవరూ ఆపలేరు!' అనేశాను.

మామ్మ నా చెయ్యి పట్టుకుని 'నువ్వెక్కడికీ ఎల్లద్ద!' అంది అకస్మాత్తుగా.

'నేనిలా నీ చెయ్యట్టుకు కూర్చుంటే బీపీలవీ ఎవరు చూస్తారు? ఏం ఫరవాలేదు. పడుకో! ఏదన్నా ఇబ్బందుంటే నోటితో చెప్పు. చేతులవీ కదపకూడదు. సరేనా?' అంటూ సర్దిచెప్పి కాసేపు కుర్చీలోకి చేరాను. ఆపరేషన్ జరుగుతోంది.

పావుగంట తరవాత తను కాస్త కదులుతున్నట్లనిపించింది. 'ఏం మామ్మా? ఏమైంది, కదులుతున్నావేం?' అంటూ కళ్లమీద గంతలు తీసి అడిగాను.

'ఈపలేన్దంది బావూ! కొద్దిగా నీల్లు తాగుతాను!' అంది నీరసంగా.

'నీళ్లు తాక్కూడదే! బాటల్లోంచే నీళ్లవీ ఎక్కిస్తాయి. కాసేపటికి తగ్గిపోతుంది. ఫరవాలేదు పడుకో!' అన్నాను. అయినా వినలేదు. కొంచెం నాలుక తడమని బతిమాలింది. సరేనంటూ ఒక డిస్పోజ్డ్ వాటర్ ఆంప్యూల్ చిదిసి కొటాయ్ సినిమాల్లో ఐందీగా వున్న హీరో నోట్లో పోసినట్టు ఆరేడు చుక్కలు పోశాను. తపతప చప్పరించేసి 'మరికొద్దిగ..!' అంటూ బతిమాలింది.

'ఇంకానయం. అన్నేసి తాక్కూడదు. మళ్లీ కక్కుకావు!' అంటూ కొప్పుద్దాను.

'నువ్వక్కడే ఉండు బావూ!' అంటూ మళ్లీ చెయ్యిపట్టుకుంది. నుస్తింతగా విడిపించుకుని, సెడేట్ చేసేశాను.

ఆపరేషన్ అయిపొయిన తరవాత కళ్లమీద గంతలు తీసి, ఏం మామ్మా? ఏయే దేశాలు తిరిగొచ్చావు? గురకలు గురకలు పెట్టేసావు!' అన్నాను తన గాజు కళ్లలోకి చూస్తూ!

'ఇంకా సెయ్యనేదా?' అంది చేతులూపుతూ.

'అయిపొయిందీ? నీకు తెలీలేదా?' అన్నాను.

'పొద్దుం తెలిసిందేటి? లోన కాయేదో ఉందనిసి సెప్పింది మావూల్లో ఏనియమ్మ!' అంది అమాయకంగా.

'కాయందే సీకేటి, పందుందే సీకేటి? ఇంక సీకే కష్టపూ నేకుంట సేస్సింది డాట్రమ్మ! దణ్ణవెట్టుద్ద ఓపాల!' అన్నాను తన రెండు చేతులూ పట్టుకుని పైకెత్తుతూ!

మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్న ఆ ముదుచుకున్న చేతుల వెనక తెరుచుకున్న హృదయం కనబడింది మాకు.

జీతానికి పనికొచ్చే వాళ్లమే అయినా ఇవన్నీ జీవితానికి పనికొచ్చే సందర్భాలు! ఆ తృప్తి ముందు ఏ అలవెన్సులూ, ఇంక్రిమెంట్లూ, బోనస్సులూ కూడా పనికిరావు! ఇరవయ్యేళ్లనుంచీ అదే ఘనమైన పారితోషికం!

రచయిత: జగదీశ్ కొచ్చెర్లకోట

చిరంజీవి జన్మదినం సందర్భంగా పూడిమడక రోడ్డులో ఫ్యూనర్ నిర్మించిన చిరు నీడ బస్టాప్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా అనకాపల్లిలో పూడిమడక రోడ్డులో ఫ్యూనర్ నిర్మించిన చిరు నీడ బస్టాప్ ను చిరంజీవి జన్మదిన సందర్భంగా సోమవారం ప్రారంభించారు. గత కొంత కాలంగా శిథిలావస్థలో ఉన్న చిరునీడ బస్టాప్ ని మరల అనకాపల్లి మెగాభిమానులు సహాయ సహకారాలతో ఫ్యూనర్ నిర్మించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్యనారాయణ థియేటర్ అధినేత కొణతాల రామలింగ స్వామి శ్రీ వెంకటేశ్వర థియేటర్ ప్రొప్రైటర్ మళ్ళ వెంకటరావు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సత్యనారాయణ థియేటర్ మేనేజర్ బుద్ధ శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు. మల్ల శ్రీను, నూకాంబిక ఆటో యూనియన్ (కాజీపాలెం) తాడి రామకృష్ణ, సాన వెంకట్రావు,భరణికాన రాము, బొడ్డేడ స్వామి, గంగు పాం జగదీష్, అప్పికొండ గణేష్, గొల్లవల్లి రాజు, ప్రశాంత్, నాగలవపన్, కోటిపల్లితేజు, వెంకిమువ్వల, కరెట్ల లక్ష్మణ్. మారిశెట్టి బాల. సత్తిబాబు కరణం, కరణంనాయుడు, బాలాజి, త్రినాథ్.కొమ్మూరి. ప్రసాద్.

ఎంవిఆర్ తనయుడు సతీష్ జన్మదినం సందర్భంగా అభిమానుల రక్తదానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ పారిశ్రామికవేత్త,ముత్యాల గ్రూప్స్ అధినేత, ఆధ్యాత్మిక సేవా తత్పరుడు ముత్యాల వెంకటేశ్వరరావు ద్వితీయ తనయుడు సతీష్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.

పట్టణంలోని నర్సింగ్ రావు పేట ఎం వి ఆర్ కార్యాలయంలో సతీష్ జన్మదిన వేడుకలు అభిమానుల సమక్షం లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ముత్యాల వెంకటేశ్వరరావు దంపతుల సమక్షంలో అభిమానుల కేరింతల మధ్య సతీష్ కట్ చేశారు. ఈసందర్భంగాకుటుంబ సభ్యులు సతీష్ కు ఆశీస్సులు అందజేశారు.

సతీష్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ ఎప్పుడూ మా కుటుంబ సభ్యుల సమక్షంలో చేసుకున్న నా పుట్టిన రోజు నేడు ఇంత మంది అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు పెద్దలు మధ్య జరుపుకోవడం జీవితంలో మర్చిపోలేని సంఘటనని అన్నారు.మాపై మీరు చూపే ఆప్యాయత, అనురాగం చూస్తుంటే చాలా చాల ఆనందముగా వుంది అన్నారు.మా తండ్రి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇంత పెద్ద కుటుంబం గా మారింది అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతలు కావాలన్నారు. అనంతరం గాజువాక నుంచి వచ్చిన క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా 100 జతల బూట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో యువకులు చేసిన నృత్యాలు కేరింతలు అక్కడ వాతావరణాన్ని ఆహ్లాదపరిచాయి. సుమారు రెండు గంటలసేపు సాగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి బుచ్చయ్యపేట చోడవరం మండలాల నుండి వెంకటేశ్వర రావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

౯ సమస్యలు పరిష్కారం కొరకు బిజెపి జోనల్ కమీషనర్ వినతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జి.వి.ఎం.సి. జోన్- 1, 2వ వార్డు ఆదర్శనగర్ పరిసర ప్రాంతం లో ప్లే స్కూల్ ఉన్న ఏరియా రోడ్డు శిదిలావస్థకు చేరుకుందని ఆ రహదారి పై వెళ్లే వాహనాలు మరియు స్కూల్ పిల్లల ఆటోలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఈ సమస్యలు కోసం బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శ్రీమతి శిరపు రామలక్ష్మి, శ్రీ జోనల్ కమిషనర్ ఎస్. వెంకటరమణ దృష్టికి తీసుకొని వెళ్లి ఈ కారణంగా రోడ్డు మరమ్మతులు చేయాలని మరియు గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అవంతి శ్రీనివాస్ శంకుస్థాపన చేసిన ని.సి.రోడ్డు కేవలం ఆదర్శనగర్ కాలనీ కి మాత్రమే వేసి ప్రధాన రహదారిని మాత్రం అలాగే వదిలివేశారని ఆ కారణంగా వర్షాలు పడుతున్న సమయంలో విపరీతమైన బురద ఏర్పడి నీరు నిలువ ఉండటం వలన పలురకాల సమస్యలు వస్తున్నాయని మరియు ఆదర్శనగర్ కాలనీ వెనుకభాగం లో కాలువలు లేక డ్రైనేజ్ మురికి నీరు మట్టిరోడ్డు పై నిల్వ ఉండిపోయి దోమలు విపరీతంగా సంచరిచడం వల్ల కోలని వాసులు మలేరియా, డెంగ్యూ భారిన పడే అవకాశం ఉందని ఈ యొక్క సమస్య పరిష్కారం కొరకు ఇది వరకు ఆన్లైన్ కంప్లైంట్ ఇవ్వగా ఫిర్యాదు రిజిస్టర్ కాబడింది కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కానందున ఆమెతో పాటు కొంతమంది స్థానిక బీజేపీ నాయకులతో కలిసి శ్రీ జోనల్ కమీషనర్ కి వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించి తొందరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని శ్రీమతి శిరపు రామలక్ష్మి చెప్పారు.ఈ కార్యక్రమంలో జల్లా సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్ మండల ప్రధాన కార్యదర్శి కురుమెళ్ల కవిత, తోనంగి రాము స్ స్ మోర్చా ప్రెసిడెంట్ రేఖ కరుణ గుజ్జు నర్సుబాయి శిరపు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కాపుశెట్టివానిపాలెం గ్రామస్థులు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల అధ్వర్యంలో'' శ్రీ మరిడిమాంబ వెంకటేశ్వరరావు ఘన స్వాగతం పలికిన అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కాపుశెట్టివానిపాలెం గ్రామస్థులు మండలం లోని రేబాక పంచాయతీ ప్రముఖ వ్యాపారవేత్త ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు సతీష్ పాల్గొన్నారు. వారికి గ్రామస్థులు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎంవిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి స్వామివారి మెమెంటోను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీల వసతిగృహాన్ని సందర్శించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్

పాడేరు (చింతపల్లి) (విశాఖ సమాచారమ్): శిశు మరణాలు సంభవించ కుండా గర్భిణీలు 15 రోజుల ముందుగా స్థానికంగా ఉన్న గర్భిణీల వసతి గృహానికి వచ్చి సుఖ ప్రసవాలు నిర్వహించుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ జాహ్నవి అన్నారు. సోమవారం చింతపల్లి పర్యటనకు విచ్చేసిన ఆమె అల్లూరి జల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారిణి సుజాత తో కలిసి గర్భిణీల వసతి గృహాన్ని సందర్శించి గర్భిణీలకు పలు సూచనలు చేశారు. ఆదేవిధంగా గర్భిణీలకు అందుతున్న వైద్య సౌకర్యాలతో పాటు వారికి అందుతున్న పోషక ఆహారాల వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న గర్భిణీలు ప్రసవానికి 15 రోజుల ముందు గర్భిణీల వసతి గృహానికి వచ్చి ఆ పదిహేను రోజులు వైద్యారోగ్య శాఖ అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకొని సుఖంగా ప్రసవించాలని గర్భిణీలకు తెలిపారు. అదేవిధంగా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె వైద్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జల్లా వైద్య అదనపు అధికారి కిముడు లీలా ప్రసాద్, స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డి ఉమా మహేశ్వర రావు, వైద్యాధికారి గోవిందరావు, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్పందనకు 318 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ స్పందన హలులో నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి.. బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, డీఎస్ సునీత, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, పౌర సరఫరాల జల్లా మేనేజర్ డి.పుష్పమణిలతో కలిసి ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులో పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో మొత్తం 318 అర్జీలు స్వీకరించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, సెన్సస్, బీమా తదితరాలపై అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు నిమిత్తం, వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణ స్పందనకు వందనం : పెద్దాపురం మండలం, సిరివాడ గ్రామానికి చెందిన వి.జయలక్ష్మి కుమారుడు మరిపూడి వెంకట సుమన్ చిన్ననాటి నుంచి సెరెబ్రల్ పెరాలిసిస్ (సిపి)తో బాధపడుతున్నాడు. శారీరక వికలాంగ ప్రతిభావంతుడైన తన కుమారునికి వీలిచైర్ మంజూరు నిమిత్తం సోమవారం కాకినాడ కలెక్టరేట్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తల్లి జయలక్ష్మి డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డికి తన అర్జీ సమర్పించగా.. డీఆర్వో తక్షణమే స్పందించి పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఆదేశించారు. జల్లా వికలాంగ ప్రతిభావంతులు, పయోవృద్ధుల సహాయ సంస్థ అధికారి వైశ్రీరామ్ వెంకట సుమన్‌కు వీలిచైర్ అందించారు. స్పందన ద్వారా తన కుమారుని సమస్య పరిష్కారం అయినందుకు జయలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు.

ప్రేమోన్మాదం వేశాఖ్తో చెరువులో నీట మునిగి మరణించిన యువకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): కృష్ణపల్లి పంచాయితీ, బండిదొరవలస గ్రామానికి చెందిన రాయల కిరణ్, వయసు 22 ఏళ్ల చెరువులో ఈతకు వెళ్లి ప్రేమదాన్మాదం వేశాఖ్తో నీట మునిగి మరణించిన విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటన స్థలానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి జరిగిన విశయం తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ఓదార్పు ప్రభుత్వం తరుపున అదుకోవడం జరుగుతుంది అని హామీ ఇస్తూ తదుపరి జరగాల్సిన కార్యక్రమాలు చూడమని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ పరమర్శలో గ్రామ సర్పంచ్ బోను ఆదినారాయణ, వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు వెంట ఉన్నారు.

రిజర్వేషన్ల వర్తింపుపై జీవీఎల్ కృషి సఫలీకృతమయ్యే దిశగా కేంద్రం చర్యలు

ఇటీవల బీజేపీ ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు పార్లమెంటులోనూ మరియు వివిధ మంత్రిత్వ శాఖ వద్ద తూర్పు కాపులకు సంబంధించిన రిజర్వేషన్ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా వర్తింప చేసే విధంగా ప్రయత్నించిన నేపథ్యంలో చేసిన అ విజ్ఞాప్తి కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వంలో ఆ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి..

ఇటీవల కాలంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలోని మరియు అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్న తూర్పు కాపులకు సంబంధించిన రిజర్వేషన్ల వ్యవస్థ అమలులో ఉన్న లోపాలపై అనేకమంది తూర్పు కాపు సామాజిక వర్గ ప్రతినిధుల అభ్యర్థన మేరకు శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు వారిని వివిధ మంత్రిత్వ శాఖ వద్దకు తీసుకు వెళ్ళడమే కాక వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల వద్దకు, ఉన్నతాధికారుల వద్దకు తీసుకుని వెళ్లి వారి అభ్యర్థన లో ఉన్నుటువంటి న్యాయాన్ని వివరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో శ్రీ జీవీఎల్ అవిశ్రాంత కృషి మేరకు తూర్పు కాపులకు న్యాయం జరిగే ప్రక్రియ ప్రారంభమైందని చెప్పవచ్చు.ఈ నేపథ్యంలో కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖకు సంబంధించిన వెనుకబడిన వర్గాల జాతీయ కమిషన్ నుండి శ్రీ జీవీఎల్ కు అందినటువంటి లేఖలో తూర్పు కాపులకు రాష్ట్రమంతా రిజర్వేషన్ వర్తింపజేసే విషయమై శ్రీ జీవీఎల్ అభ్యర్థనను స్వీకరించి దానిపై కమిషన్ ఏర్పడిన వెంటనే ఈ ప్రతిపాదనను కమిషన్ కు సమర్పించనున్నట్లు తెలియజేశారు .

ఈ చర్యతో తూర్పు కాపులకు న్యాయం చేయాలన్న జీవీఎల్ ప్రయత్నం సఫలమయ్యే దిశగా కేంద్ర స్థాయి లో ప్రయత్నం ప్రారంభమైందని చెప్పవచ్చు.

ఎన్నో దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న తూర్పు కాపులకు న్యాయం చేయాలనే అభ్యర్థనను అధికార ,ప్రతిపక్ష పార్టీలు ఏమాత్రం పట్టించుకోకపోగా వారితో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయటం మాత్రమే తప్ప వారికి ఎటువంటి న్యాయం చేయలేదని,

కేవలం శ్రీ జీవీఎల్ యొక్క అవిరళ కృషి వలన మాత్రమే తమకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం జరుగుతున్నదని అనేకమంది తూర్పు కాపు సామాజిక వర్గ ప్రతినిధులు శ్రీ జీవీఎల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు .

దీనిపై శ్రీ జీవీఎల్ స్పందిస్తూ ఇటీవల పార్లమెంటులోనూ, ఇంకా అనేక మంత్రిత్వ శాఖల వద్ద మరియు కేంద్ర ఉన్నతాధికారుల వద్ద తూర్పు కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్ల విషయం లో న్యాయంపై జరగడంపై తాను చేసిన కృషి ఫలితంగా తూర్పు కాపు సామాజిక వర్గానికి న్యాయం జరిగే ప్రక్రియ ప్రారంభం అవడంపై ఆనందం వ్యక్తం చేస్తూ తూర్పు కాపు సామాజిక వర్గానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి అభివృద్ధికి తాను నిరంతర కృషి చేస్తానని తెలియజేశారు.

దీనిపై ఆయనకు అనేకమంది తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు శ్రీ జీవీఎల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆసరా ఛారిటబుల్ సొసైటీతో కుట్టు శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్ల పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం మల్కాపురం, శివనగర్ స్థానిక గ్రంధాలయంలో ఆసరా చారిటబుల్ సొసైటీ సహకారంతో కుట్టు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కోర్సు పూర్తి చేసుకున్న సర్టిఫికేట్లు ఆసరా సంస్థ ప్రతినిధి శ్రీమతి సుధ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు ఆర్థికంగా ఎదగడానికి దీనిని ఉపయోగించుకోవాలని, సెంటరును నిరంతరం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దా నాయకులు జయలక్ష్మి, స్థానిక నాయకులు రమణ గారు, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఎం. సుధ, కృష్ణారావు పాల్గొన్నారు. టైలరింగ్ టీచరు రాజేశ్వరి మరియు కాత్యాయని శిక్షణ పొందిన వారు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ ఆసరాకి ధన్యవాదాలు తెలియజేశారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రులు చింతపల్లి రాకతో ఇబ్బందులు పడిన విద్యార్థులు, వ్యాపారులు

పాడేరు (చింతపల్లి), (విశాఖ సమాచారమ్): మన్యం ఏతారి అల్లూరి సీతారామరాజు శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్ ముండా, పీడిక రాజన్న దొర లు చింతపల్లి రాకతో ఆటోలలో పాఠశాలలకు వెళ్లే చిన్నారి విద్యార్థులు, వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక హనుమాన్ కూడలి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు రహదారికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చింతపల్లి మండల కేంద్రంలోని దుకాణ సముదాయాల చెంత టోసిపాయి నిర్మానుషంగా దర్శనమిచ్చింది. గత ప్రభుత్వాల హయంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు పర్యటన సందర్భాల్లో ఇటువంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదు. అంతేకాకుండా ఈ బారికేడ్లు ఏర్పాటు చేయడం వలన పాఠశాలు ఆటోలలో వెళ్లే చిన్నారి విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం బ్రిటిష్ పాలకులు ప్రజలను హింసిస్తుంటే, వారిని ఎదుర్కొని తిరుగుబాటు చేసి యుద్ధం చేసిన అల్లూరి సీతారామరాజు చింతపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేసి అయుధాలు స్వాధీనం చేసుకుని బ్రిటిష్ పాలకులపై పోరాటానికి శ్రీకారం చుట్టి నేటికి వందేళ్లు పూర్తి అయిన సందర్భంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు చింతపల్లి రాకను పురస్కరించుకొని పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయడంతో బ్రిటిష్ పాలకుల కన్నా మన పాలకుల వల్లే ప్రజలు ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం చర్చనీయాంశంగా మారింది.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దుచేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బ్రిటీష్ కాలంలోనే కార్మికులు పోరాడి, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం 4లేబర్ కోడ్స్‌గా మార్చివేయాడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ రోజు జగదాంబ సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు కార్మిక ప్రదర్శన జరిగింది.

ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మార్చిన లేబర్ కోడ్స్ వలన కార్మికుల ప్రాధిమికమైన సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకొనే హక్కు, యాజమాన్యంతో బేరసారాలాడే హక్కులు వంటివి కోల్పోయే ప్రమాదం వుందని, శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఫిక్స్‌డ్ టెర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని, యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే ఈ లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికవర్గం పెద్దఎత్తున పోరాడుతుందన్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని వ్యతిరేకిస్తున్నాయని అయినా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై బలవంతంగా అమలు చేయడం కోసం అన్ని రాష్ట్రాల కార్మికశాఖ మంత్రులతో 2022 ఆగస్టు 25, 26 తేదీలలో మన రాష్ట్రంలో తిరుపతి నగరంలో సమావేశం నిర్వహిస్తుదన్నారు. ఈ సమావేశాల నిర్వహణ బాధ్యత నుండి మన రాష్ట్ర ప్రభుత్వం వైదొలగాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేసాయి.

ప్రస్తుతం ఉన్న కార్మికచట్టాల వలన కార్మికులకు కొంత మేలు జరుగుతుంది. వీటిని ఇంకా పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వుందన్నారు. ఈ చట్టాలను కూడా యజమానులకు అనుకూలంగా మార్చివేస్తే వున్న హక్కులు కోల్పోయి కార్మికుల కుటుంబాలు రోడ్డునపడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.

కావున ఈ లేబర్‌కోడ్స్‌ను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నిర్ణయం తీసుకోవాలని, ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, తిరుపతిలో జరిగే సమావేశాల నిర్వహణ బాధ్యత నుండి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగాలని, కార్మికులకు నష్టం జరిగే ఇటువంటి సమావేశాలను బహిష్కరించాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాము.

ఈ ప్రదర్శనలో సిఐటియు నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, కె.ఎం.శ్రీనివాస్, ఎస్.జ్యోతీశ్వరరావు, వి.క్రిష్ణారావు, ఎఐటియుసి నాయకులు పడాల రమణ, డి.ఆదినారాయణ, ఏఐఫ్‌టియుఐ నాయకులు ఎన్.కనకారావు, వెంకటలక్ష్మి, ఐఎన్‌టియుసి నాయకులు కె.ఈశ్వరరావు, రామచంద్రరావు, ఐఎఫ్‌టియు నాయకులు వై. కొండయ్య, లక్ష్మీనారాయణ, టిఎన్‌టియుసి నాయకులు ఎం.శ్రీకృష్ణ, పైడిరాజు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు వై.మస్తాన్, హెచ్‌ఎంఎస్ నాయకులు డి.అప్పారావు, డిఎన్ఇయు నాయకులు డి.వి.రమణ రెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ రద్దు చేయాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో లంకెలపాలెం జంక్షన్ లో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 25న తిరుపతిలో నిర్వహిస్తున్న కార్మిక శాఖ ప్రతినిధుల సమావేశాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు, కార్మిక హక్కులకు, చట్టాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. కార్మికులను బానిసలుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ధ్వజమెత్తారు. దేశంలో బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ వారి కంటే ఘోరంగా కార్మిక హక్కులను నాశనానికి పూనుకున్నారని అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చడం దుర్మార్గం అన్నారు. మోడీ ప్రభుత్వం ఆచర్యలను ఉపసంహరించుకోక పోతే తీవ్రమైన పోరాటాన్ని ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి వెంకటస్వామి, ఎస్ క్రిను, రమణ రామకృష్ణ, అప్పారావు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏ,బి,సి,డిల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): కేంద్ర మంత్రి వర్యులు గౌ., శ్రీ కిషన్ రెడ్డి కి, అర్జున్ ముండా కి,ఎమ్మెల్సీ మాధవ్ గారికి, సోము వీర్రాజు గారికి, కురుసా ఉమా మహేశ్వరరావుకి వినతి పత్రం అందజేసిన అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు మాదిగ రిజర్వేషన్ పొరాట సమితి జాతీయ అధినేత గౌ., మంద కృష్ణమాదిగ గారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్సీ ఉప కులాల ఏ, బి, సి, డి, ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని 28 సం., రాల సుదీర్ఘ పోరాటంలో ప్రస్తుతం కేంద్ర లో ఉన్న తమ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ ఎ బి సి డి ల వర్గీకరణ వర్గీకరణ చేస్తామని మా అధి నాయకుడు కు మీరు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఎస్సీల వర్గీకరణ ఊసెత్త లేదు, మాదిగలకు న్యాయం చేయాలని కూడా మర్చిపోయారు.

కేంద్రంలో అధికారం లో ఉన్న మీ పెద్దలు మీరు మీ బిజెపి ప్రభుత్వము ఎస్సీ ల వర్గీకరణ చేస్తేనే ఎస్సీ లో ఉన్న 59 కులాల వారికి,సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యగ అవకాశాల్లో సమాన న్యాయం మా మాదిగ లకు జరుగతుందని తమకు తెలియ జుసుకుంటున్నాము. కావున రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో నైన ఎస్సీ ల ఏ బి సి డి ల వర్గీకరణ బిల్లు పెట్టి శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నమని మా ఈ విన్నపాన్ని సహృదయం తో ఆలోసించి ఎస్సీ ఏ బి సి డి ల వర్గీకరణ బిల్లు ద్వారా మా మాదిగ లకు న్యాయం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెందుర్తి కన్వినర్ గొటివాడ సామ్రాట్ కుమార్ మాదిగ, కొల్లి చిన్న అప్పారావు, కట్టుమూరి మంగరాజు,చోడవరం ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ఎలకా మల్లి బాబు మాదిగ, మాడుగుల ఇన్ చార్జి మోర్ల శ్రీనివాస రావు మాదిగ, చెవ్వేటి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): గిరిజనుల భూమిని ఆక్రమించి గిరిజన వ్యవసాయాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మండలంలోని శివం దొరవలస గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు సోమవారం, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యవర్గ సభ్యులు పి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఒక మాజీ సైనిక ఉద్యోగి కి ప్రభుత్వం వారు ప్రభుత్వ నిబంధన ప్రకారం కొంత భూమిని కేటాయించారని సదరు మాజీ సైనికుడు ఆ భూమిలో పాటు మరికొంత గిరిజన భూమి ఆక్రమించి ఆ భూమిలో గిరిజనులు వేసిన కంది మొక్కలను సదరు మాజీ సైనిక ఉద్యోగి అతని మనుషులతోపికి వేశారని గిరిజనులమైన మా భూమిని సదరు మాజీ సైనిక ఉద్యోగి ఆక్రమించారన్న విషయాన్ని గతంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ విషయంపై స్థానిక తాసనలన్నులు దృష్టి సారించి వారికి గిరిజనులకు చెందిన భూమిని గిరిజనులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

స్పందనలో 242 ఫిర్యాదులు దరఖాస్తులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకట రమణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి.డి. సీతా మహాలక్ష్మి దరఖాస్తులు స్వీకరించారు.

స్పందనలో 242 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాల పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో అలక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ ఓపెన్ కాకూడదని, కాలపరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

ప్రొబేషన్ పూర్తి అయిన సచివాలయం ఉద్యోగులకు సి.పి.యస్ నంబర్ లు రావటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న ముఖ్య సూచనలు ఆలస్యం చేయకుండా అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న జగనన్న తోడు, విద్యా దీవెన వంటి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందించే విషయం లో అలసత్వం వలదని అధికారులను ఆదేశించారు.

ఏఎన్ఎం లు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాటశాలల్లో తరుచూ తనిఖీలు నిర్వహించి పిల్లల సంక్రిమం కొరకు కృషి చేయాలన్నారు.

అనంఘటిత కార్మికులు వివరాలను వెంటనే ఇ-శ్రమ్ యాప్లో నమోదు చేయించాలని జిల్లా లేబర్ అధికారికి ఆదేశించారు. ప్రతి సచివాలయంలో %×=జుజు% ద్వారా బ్రైన్ టికెట్ బుకింగ్ సేవలు ప్రారంభించటం జరిగిందని వాటిని ప్రజలు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని %+హాబ్రూ% కోఆర్డినేటర్ ను ఆదేశించారు. ఏ. పీ. సేవ పోర్టల్ ద్వారా సచివాలయంలో అందుతున్న వినతులు సంఖ్య చాలా తక్కువగా ఉందని, కావున ప్రతి ఒక సచివాలయం లో దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని జి.వి.యం.సి అధికారులకు ఆదేశించారు.

తదుపరి జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు.

సోమవారం స్పందన కార్యక్రమం లో 190 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ హుస్సేన్ సాహెబ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీ ఇవ్వడం కాదు... ఆర్డర్ కాఫీ ఇవ్వండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): తాత్కాలిక హామీలు ఇవ్వడం కాదు.. శాశ్వత ఉద్యోగ ఆర్డర్ కాఫీ ఇచ్చి బాధిత కుటుంబానికి భరోసా కల్పించాలని తెలుగు దేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. సోమవారం ఆమె టిడిపి మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, కార్యకర్తలతో కలిసి తాజంగి కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ మృతి చెందిన మడిగుంట గ్రామానికి చెందిన పాటూరి గీతా మాధురి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తాజంగి కస్తూర్బా పాఠశాలలో సందర్శించి గీతా మాధురి మరణానికి గల కారణాలను పాఠశాల సిబ్బంది, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని తాజంగి కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పెదబరడ పంచాయతీ మడిగుంట గ్రామానికి చెందిన పాటుకూరి గీతా కుమారి హత్యాన్మరణంతో ఆ కుటుంబం దిక్కులేనిదయిందన్నారు. తండ్రి లేని ఆ అమ్మాయి తల్లికి చేదోడువాదడుగా ఉండవలసిన సమయంలో ఈ విధంగా మృతి చెందడం విచారకరమన్నారు. పదవ తరగతి చదువుకుంటున్న గీతామాధురి తల్లి లక్ష్మికి వ్యవసాయ, కూలి పనులలో చేదోడుగా ఉండేది అన్నారు. ఆమె మరణంతో తల్లికి, చిన్నారి తమ్ముడికి దిక్కు లేకుండా పొయిందని, కనుక గీతా మాధురి తల్లి లక్ష్మికి ఆ పాఠశాలలో ఏదో ఒక ఉపాధి కల్పిస్తామని చెప్పడం కాకుండా తక్షణమే ఆమెకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ ఆర్డర్ కాఫీ అందించి వైకాపా ప్రభుత్వం ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ దుచ్చరి బిడ్డిబాబు, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, నాయకులు లక్ష్మణరావు, మండల ఉపాధ్యక్షులు కిముడు లక్ష్మయ్య, గొల్లారి మంగు, లక్ష్మణ్, రాము ఖాసీం వల్లి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24x7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.